


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 18 సంచిక : 17 | 03-03-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

- బయటపడుతున్న మోడీ దుర్మార్గ చర్యలు
- ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు
- మోడీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి
- వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్
- శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపు నిచ్చారు. వికారాబాద్‌లో పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు.ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావే శంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్ధానికి సిద్ధం కావా లని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.



## అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు

మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నిబంధన లకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్సవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరమని అన్నారు.

వార్త 2లో



## కువైట్‌లో కూలిన అమెరికన్ ఫైటర్ జెట్

అమెరికా సైనిక యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ తెలిపింది. అమెరికా ఎఫ్–15 యుద్ధ విమానం కువైట్ గగనతలంలో కూలిపోయింది. విమానం కూలిపోయే ముందు పైలట్ విమానంలో నుండి బయటకు వెళ్లాడని అంతర్జాతీయ మీడియా నివేదిస్తోంది. పైలట్ స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. విమాన ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు విడుదలయ్యాయి. విమానం మంటల్లో చిక్కుకుని పడిపోతున్నట్లు వీడియోలో కనిపిస్తోంది.

వార్త 2లో



## వేయికోట్లు వసూలుకు వచ్చారా

రాహుల్ రాకపై కెటిఆర్ ఎద్దేవా

హైదరాబాద్

: లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆసక్తికర పోస్టు చేశారు. గాంధీ కుటుంబానికి రూ.1000 కోట్లు ఇస్తానని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్ పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది. ఎక్స్‌లో కేటీఆర్ ఏమన్నారంటే.. 'హలో రాహుల్‌గాంధీ.. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఏటీఎం అయిన తెలంగాణకు స్వాగతం' అంటూ వెల్‌కమ్ చెప్పారు. 'మీరిప్పుడు సీఎం దగ్గర రూ.1000 కోట్లు వసూలు చేసుకోవడానికి వచ్చారా..?' అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. 'పనిలోపనిగా మీరు 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 ఇతర వాగ్దానాల పురోగతిని సమీక్షించడంపై కూడా కొంచెం శ్రద్ధ పెట్టండి' అని సూచించారు.


## దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

### క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసే శాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకు పోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్ధరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ – 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం.



## ఈ యుద్ధం మరో నాలుగైదు వారాలు జరగొచ్చు

వార్త 2లో

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

### తెలంగాణ వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిది

మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల దృష్ట్యా.. తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు 24..7 కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. అవసర మైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.



## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

మంగళవారం రాత్రి ఆకాశంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. సంపూర్ణ చంద్రగ్రహణంతో ఈ అవకాశం దక్కనుంది. ప్రపంచవ్యాప్తంగా 'బ్లడ్‌మూన్' కనువిందు చేయనుంది. మంగలశారం మధ్యాహ్నం 3.20 గంటల ప్రాంతంలో బ్లడ్‌మూన్ దశ ప్రారంభం కానుంది. అయితే, దీని ప్రభావం మాత్రం 4.34 గంటల నుంచి మొదలవ్వనుంది. ఇండియాలోని చాలా రాష్ట్రాల్లో బ్లడ్‌మూన్‌ను చూడాలంటే సూర్యాస్తమయం వరకు వేచి చూడాల్సిందే.

వార్త 2లో

## ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం

### సౌదీలో అతిపెద్ద చమురుశుద్ధి కేంద్రంపై దాడి

అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇప్పటికే అనేక భవనాలు, కీలక స్థావరాలు నేలమట్టం అయ్యాయి. అయితే తాజాగా సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీపై షాహెద్–136 డ్రోన్‌తో దాడి చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్నాయి.

వార్త 2లో





2 లో..

## పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు శంషాబాద్ నుంచి పలు విమానాల రద్దు

# అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు

## ఎక్స్‌వేటర్లతో ఇసు క తవ్వకాలే నిదర్శనం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నిబంధనలకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్స్‌వేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరమని అన్నారు. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్ పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు తుంగలో తొక్కి అన్నారం బ్యారేజి పిల్లర్ల వద్ద ఇసుక తవ్వకాలు చేసి బ్యారేజీని రేవంత్ సర్కార్ ప్రమాదంలోకి నెడుతుందని తెలిపారు. ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసే కుట్రే అని ఆరోపించారు. పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ వనరులను కాంగ్రెస్ పార్టీ ఎలా కొల్లగొడుతుందో చెప్పడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇది అని చెప్పారు.కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని కేటీఆర్ స్పష్టం చేశారు. అందినకాడికి దోచుకో.. దొరికినకాడికి అమ్ముకో.. ఇవే తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలన సూత్రాలు అని వ్యాఖ్యానించారు. తెలంగాణను నిలువు దోపిడి చేస్తున్న కాంగ్రెస్ నాయకులారా.. ప్రజలు మీ భరతం పట్టే రోజు అతి దగ్గరలోనే ఉంది.. ఖబడ్దార్ అని హెచ్చరించారు.

# కువైట్‌లో కూలిన అమెరికన్ ఫైటర్ జెట్

## తామే కూల్చామని ఇరాన్ ప్రకటన

**కువైట్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా సైనిక యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ తెలిపింది. అమెరికా ఎఫ్–15 యుద్ధ విమానం కువైట్ గగనతలంలో కూలిపోయింది. విమానం కూలిపోయే ముందు పైలట్ విమానంలో నుండి బయటకు వెళ్లాడని అంతర్జాతీయ మీడియా నివేదిస్తోంది. పైలట్ స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. విమాన ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు విడుదలయ్యాయి. విమానం మంటల్లో చిక్కుకుని పడిపోతున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ఇరాన్ ఒకేసారి ఇజ్రాయిల్, గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా వైమానిక స్థావరాలపై క్షిపణులను ప్రయోగించడం ద్వారా తన దాడులను కొనసాగిస్తోంది. కువైట్ ఇంటిగ్రేటెడ్ పెట్రోలియం ఇండస్ట్రీస్ కంపెనీ సోమవారం విమానం శిథిలాలు మినా అల్ అహ్మది శుద్ధి కర్మాగారంలోకి పడ్డాయని ధృవీకరించింది. ఇద్దరు కార్మికులు గాయపడ్డారని కిపిక్ తెలిపింది. ఈ ప్రాంతంలో మోహరించిన ఎంఐఎం–104 పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థ ద్వారా విమానం ప్రమాదవశాత్తూ కూలిపోయిందని అనుమానిస్తున్నారు. పేట్రియాట్ అనేది బాలిస్టిక్ క్షిపణులు, శత్రు విమానాలను కూల్చివేసేందుకు సాధారణంగా ఉపయోగించే అధునాతన వ్యవస్థ. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా వైమానిక స్థావరాలున్న గల్ఫ్ దేశాలపై కూడా క్షిపణి దాడులకు దిగింది. యూఏఈ, కువైట్, బహ్రెయిన్, ఖతార్ తదితర దేశాల్లోని అమెరికా బేస్‌లపై దాడులు చేసింది. కాగా, సోమవారం శత్రు దేశానికి చెందిన ఓ ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్టు ఇరాన్ ప్రకటించింది. కువైట్ గగనతలంలో ఎగురుతున్న ఒక ఎఫ్–15 ÷ైటర్ జెట్‌ను తమ క్షిపణి వ్యవస్థతో కూల్చివేసినట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన వీడియోను కూడా ఇరాన్ విడుదల చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియో ప్రకారం.. ఓ యుద్ధ విమానం మంటల్లో చిక్కుకుని నెమ్మదిగా కిందకు పడిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ విమానం అమెరికాదా లేక ఇజ్రాయెల్‌దా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. పైలట్లు ఇద్దరు పారాచూట్ల సాయంతో క్షేమంగా బయటపడినట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే, ఈ యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందంటూ వస్తున్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. అమెరికాతో చర్చల ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఇరాన్, అమెరికా మద్దతు కలిగిన ఇజ్రాయెల్ మధ్య దాడులు, ప్రతిదాడులు మూడో రోజుకు చేరుకున్నాయి. యుద్ధం ప్రారంభమైన మొదటి రోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ కూడా దాడులు ప్రారంభించింది.

# నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

## ఆకాశంలో కనిపించనున్న బ్లడ్‌మూన్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మంగళవారం రాత్రి ఆకాశంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. సంపూర్ణ చంద్రగ్రహణంతో ఈ అవకాశం దక్కనుంది. ప్రపంచవ్యాప్తంగా 'బ్లడ్‌మూన్' కనువిందు చేయనుంది. మంగలశారం మధ్యాహ్నం 3.20 గంటల ప్రాంతంలో బ్లడ్‌మూన్ దశ ప్రారంభం కానుంది. అయితే, దీని ప్రభావం మాత్రం 4.34 గంటల నుంచి మొదలవ్వనుంది. ఇండియాలోని చాలా రాష్ట్రాల్లో బ్లడ్‌మూన్‌ను చూడాలంటే సూర్యాస్తమయం వరకు వేచి చూడాల్సిందే. ఇక, తెలుగు రాష్ట్రాల్లో కూడా సాయంత్రం 6 గంటల తర్వాతే బ్లడ్‌మూన్ ఉంటుంది. గ్రహణం ముగిసే చివరి ఘట్టాన్ని వీక్షించే అవకాశం కూడా తెలుగు రాష్ట్రాలకు ఉండనుంది. భూమి నీడ చంద్రునిపై పూర్తిగా పడినప్పుడు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుంది. భూ వాతావరణం సూర్యకాంతిని వక్రీకరించి, కేవలం ఎరుపు రంగు కిరణాలను మాత్రమే చంద్రునిపైకి ప్రసరింపజేస్తుంది. దీని వల్ల చంద్రుడు ఎరుపు రంగులో మెరుస్తూ కనిపిస్తాడు. చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తాడు కాబట్టి.. దాన్ని 'బ్లడ్‌మూన్' అని పిలుస్తారు. చంద్రునిపై భూమి నీడ దాదాపు ఒక గంట రెండు నిమిషాల పాటు పడనుంది. అయితే, ఇండియాలోని ప్రజలు బ్లడ్‌మూన్‌ను కొంత సమయం పాటు మాత్రమే చూసే అవకాశం ఉంటుంది. దేశంలోని చాలా నగరాల్లో 7 నుంచి 25 నిమిషాల పాటు బ్లడ్‌మూన్‌ను వీక్షించే అవకాశం ఉంటుంది. దేశ రాజధాని ఢిల్లీ ప్రజలకు దాదాపు 20 నిమిషాలకుపైగా సమయం వరకు గ్రహణాన్ని వీక్షించనున్నారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించడానికి భారతదేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంతాలు అత్యంత అనుకూలమైనవి. ఈ ప్రాంతాల్లో త్వరగా చంద్రోదయం అవుతుంది కాబట్టి గ్రహణం ఎక్కువ సేపు ఉంటుంది. ఇటానగర్,గువహటి, సిలిగురి, కోల్‌కతా వంటి నగరాల్లో గ్రహణం అత్యంత స్పష్టంగా, ఎక్కువ సమయం పాటు కనిపిస్తుందని ఖగోళ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# ఈ యుద్ధం మరో నాలుగైదు వారాలు జరగొచ్చు

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

ఇరాన్‌తో యుద్ధం మరో నాలుగు, ఐదు వారాలు జరగొచ్చని, ఆ యుద్ధం ముగిసేలోపు మరింత మంది ఎక్కువ అమెరికా సైనికులు మృతి చెందే అవకాశం ఉందని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మరికొద్ది రోజుల పాటు పూర్తి స్థాయిలో కొనసాగుతుందన్నారు. అలాగే అమెరికా సైనికుల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు ముగ్గురు అమెరికా సైనికులు మృతి చెందారు. మా సైనికుల మృతికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటాం. యుద్ధం ముగిసేలోపు మరింత మంది అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోయే అవకాశముంది. అయినా ముందుకే వెళ్తాం. ఈ దాడుల వల్ల ఇరాన్‌లో 200 మంది మరణించినట్టు తెలిసింది. ఇరాన్ ఐఆర్‌జీసీ, మిలిటరీ దళాలు ఆయుధాలు వీడితే వారికి రక్షణ కల్పించేందుకు సిద్ధం. లేదంటే వారికి చావు తప్పదు. అలాగే చర్చల కోసం మా దౌత్య మార్గాలు ఇప్పటికీ తెరిచే ఉన్నాయి' అని ట్రంప్ పేర్కొన్నారు . అలాగే తనపై జరిగిన హత్యాయత్నాల గురించి కూడా ట్రంప్ స్పందించారు. 'ఖమేనీ ప్రోద్బలంతో నాపై ఇప్పటికి రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. అయితే, నేను మొదటి ప్రయత్నంలోనే అతడి కథను ముగించా. నన్ను పట్టుకోకముందే, నేను అతడిని పట్టుకున్నా. ఇరాన్‌పై విస్తృత స్థాయిలో దాడులు జరుపుతున్నాం. ఆ ఆపరేషన్ 4–5 వారాలు కొనసాగొచ్చు. యుద్ధ తీవ్రతను ఇదే విధంగా కొనసాగించడం అమెరికా, ఇజ్రాయెల్‌కు పెద్ద కష్టం కాదు' అని ట్రంప్ పేర్కొన్నారు.

# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

బయటపడుతున్న మోడీ

దుర్మార్గ చర్యలు

ఇరాన్ లాంటి దుస్థితి

భారత్‌కు రాకూడదు

మోడీ తీరుతో ప్రమాదంలో







దేశ పరిస్థితి

## వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్

## శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్

**వికారాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు.ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్దానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో–అమెరికన్ ట్రేడ్ డీల్‌తో ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పార్టీ.. ప్రభుత్వం కలిసి మంచిగా పనిచేస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు. సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టాలని పార్టీ సీనియర్ నేత వీహెచ్ కోరగా.. అందుకు రాహుల్ సమ్మతి తెలిపారు. సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల పీఏసీ సభ్యులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్, వైఎస్ షర్మిల తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్.. ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి అనంతగిరి హరితా రిసార్ట్స్‌కు బయలుదేరారు. అక్కడ జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొనన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. అంతుకుముందు ఉదయం ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ వికారాబాద్ జిల్లాకు బయలుదేరారు. వికారాబాద్ ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరు అయ్యారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రస్తుత రాజకీయ అంశాలు, పార్టీ బలోపేతం తదితర కీలక విషయాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులను ఖరారు చేసే అవకాశం ఉంది. రాజ్యసభ రేసులో అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, వీహెచ్, దొమ్మటి సాంబయ్య, బెల్లయ్య నాయక్, హజ్మతుల్లా హుస్సేన్ ఉన్నారు. వికారాబాద్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మంత్రి వివేక్ వెంకటస్వామి స్వాగతం పలికారు. హెలిప్యాడ్ దగ్గర బొకేతో స్వాగతం పలికిన మంత్రి వివేక్ రాహుల్ గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో సంపత్ కుమార్, షబ్బీర్ అలీ, సునీతారావులు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. సమావేశంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై రాహుల్ గాంధీ చర్చించినట్లు సమాచారం. రాహుల్ గాంధీతో పాటు కేసి వేణుగోపాల్ సమావేశంలో పాల్గొన్నారు.

# పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు

## శంషాబాద్ నుంచి పలు విమానాల రద్దు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్ నుంచి విదేశాలకు వెళ్లాల్సిన అనేక విమానాలు రద్దయ్యాయి. ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణం కారణంగా విమానాయన సంస్థలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి. శంషాబాద్ విమానాశ్రయం నుంచి దోహా, అబుదాబి, జెడ్డా, సౌదీ అరేబియా వెళ్లాల్సిన విమానాలు రద్దయ్యాయి. అలాగే కువైట్, దుబాయ్, మస్కట్, మదీనా వెళ్లే సర్వీసులు కూడా తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన సుమారు 22 విమానాలు రద్దు కాగా, వివిధ దేశాల నుంచి రావాల్సిన మరో 22 విమానాలు కూడా రద్దయ్యాయి.

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం దృష్ట్యా ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎమిరేట్స్, కతార్ ఎయిర్‌వేస్ వంటి విమానయాన సంస్థలు విమానాలను రద్దు చేశాయి. విమానాల రద్దుతో శంషాబాద్ విమానాశ్రయం పరిసరాలు ప్రయాణికుల లేక వెలవెలబోతున్నాయి. ప్రయాణికులకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక సూచన జారీ చేసింది. మిడిల్ ఈస్ట్ దేశాలకు ప్రయాణాలను రద్దు చేసుకోవాలని స్టేటస్‌ను ఎయిర్‌లైన్ వెబ్‌సైట్‌లు, ఎయిర్‌పోర్ట్ అధికారుల ద్వారా తెలుసుకోవాలని డీజీసీఏ సూచించింది.

# ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం

## సౌదీలో అతిపెద్ద చమురుశుద్ధి కేంద్రంపై దాడి

**టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇప్పటికే అనేక భవనాలు, కీలక స్థావరాలు నేలమట్టం అయ్యాయి. అయితే తాజాగా సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీపై షాహెద్–136 డ్రోన్‌తో దాడి చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్నాయి. ఈ దాడి ప్రభావం చమురు ధరలపై ఉంటుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మీడియా కథనం ప్రకారం.. సోమవారం ఇరాన్ అరామ్ కో రిఫైననరీపై దాడి చేసింది. ఈ దాడి కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన నేపథ్యంలో ర్ి÷నైరీని తాత్కాలికంగా మూసివేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని సమాచారం. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆస్తి, ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులకు ఇరాన్ ప్రతీకార దాడులకు దిగిన తరువాత చమురు ధరలు గణనీయంగా పెరిగాయి. ఈ యుద్ధం కారణంగా వివిధ దేశాలకు ఇంధన కొరత ఏర్పడనుంది. ఇప్పటికే యుద్ధం కారణంగా చమురు ధరలు మండుతున్నాయి. చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిలో నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకోవడంతో ధరలు 10 శాతం మేర పెరిగాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 80 డాలర్లు దాటింది. ఇప్పుడు తాజా దాడులతో ఈ ధర మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇంధన ధరలు పెరుగుదల అనేది సామాన్యులు వినియోగించే కిరాణా సామాగ్రి, ఇతర వస్తువుల ధరలపై ప్రభావం చూపనుంది. చాలా మంది వినియోగదారులు ఇప్పటికే పెరిగిన ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్నారు. మరోవైపు, పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై డ్రోన్ దాడి జరగ్గా.. దుబాయ్, దోహా, అబుదాబి, జెరూసలెంలోనూ సోమవారం పేలుడు శబ్దాలు వినిపించాయి.

## ఇజ్రాయిల్ ప్రధాని కార్యాలయంపై దాడి

**టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి**

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేసింది. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయాన్ని తమ క్షిపణి విజయవంతగా ఢీకొట్టిందని ప్రకటించింది. దాడి జరిగినట్టు చెబుతున్న సమయంలో నెతన్యాహు తమ కార్యాలయంలో ఉన్నారా లేదా అనేది ఇంకా తెలియలేదు. 'క్రిమినల్ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు, ఎయిర్ ఫోర్స్ కమాండర్ కార్యాలయాన్ని ఖైబర్ షెకాన్ బాలిస్టిక్ క్షిపణి విజయవంతంగా ఢీకొట్టింది' అని ఆర్ఆర్‌జీసీ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఇరాన్ ప్రకటనను ఇజ్రాయెల్ ఇంకా ధ్రువీకరించలేదు. అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేని మరణించడంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరాన్ ప్రతిదాడులకు దిగింది.


## FORM IV(See Rule8)

Statement about ownership and other particular about newspaper Akshara Kalam Telugu daily to be published in the first issue every year after the last day of February.

1. Placeof Publication: : H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)

2. Periodicity of the publication: Daily

3. Printers Name: **Pittala Ramakrishna**
Nationality: INDIAN
Address: H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)

4. Publishers Name: **Pittala Ramakrishna**
Nationality: INDIAN
Address: H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)

5. Editors Name: **Pittala Ramakrishna**
Nationality: INDIAN
Address: H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)

6- Name and Address of individuals Who own the newspaper and partners of shareholders holding more than one percent of the total capital: H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)

1, **Pittala Ramakrishna** , hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date: 03-03-2026
Place of Nalgonda

for
**AKSHARA KALAM**
**SD/-PITTALA RAMAKRISHNA**
signature of publisher

# రాష్ట్ర ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**హోళీ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కాంక్షించిన మంత్రి**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



?రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగుల పండుగ హోళీ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పండుగ మన సమాజంలో సోదరభావాన్ని, ప్రేమాభిమానాలను పెంపొందించాలని ఆయన కోరారు. అందరూ కలిసి జరుపుకునే ఈ రంగుల పండుగ మన సంస్కృతికి, ఐక్యతకు నిదర్శనమని, రసాయన రంగులకు దూరంగా ఉండి, ప్రకృతి సిద్ధమైన రంగులతో పర్యావరణానికి హాని కలగకుండా పండుగను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ హోళీ, ప్రతి ఇంటిలో సుఖసంతోషాలను, సిరిసంపదలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ?రాష్ట్ర ప్రజలందరూ సురక్షితంగా, ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

# మంగళవారం హోలీ పండుగ

## స్పష్టం చేసిన తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘ అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ

**అక్షర కలం : చిట్యాల**



తెలుగు రాష్ట్రాలలో హోలీ పండుగ ఎప్పుడు జరుపుకోవాలనే విషయంపై తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఒక క్లారిటీ ఇచ్చారు. కొన్ని క్యాలెండర్లలో ఫిబ్రవరి 3, , మరికొన్ని క్యాలెండర్లలో ఫిబ్రవరి 4 హోలీ పండుగ చూపెట్టడంతో ప్రజలు ఎప్పుడు జరుపుకోవాలని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఆయన ప్రజలకు వివరిస్తూ పంచాంగం ప్రకారం సోమవారం కామదహనం, మంగళవారం రోజున హోలీ పండుగ భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామదహనం అనేది చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌహార్ద్రం, సోదరభావం పెంపొందించే పండుగగా హోలీకి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రంగుల పండుగను పరస్పర గౌరవంతో, ఎలాంటి అపశృతి లేకుండా జరుపుకోవాలని సూచించారు హోలీ పండుగలు ఎటువంటి రసాయనిక రంగులు వాడకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .పురపాలక ప్రాంత ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ పద్ధతుల్లో పండుగను నిర్వహించాలని, యువత ప్రత్యేకంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. భక్తి, ఆనందాల మధ్య హోలీ సంబరాలు చిట్యాలలో మరింత వైభవంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ధూప దీప నైవేద్యాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నగర ప్రజలు సామాజిక ఐక్యతను చాటుతూ పండుగను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పాత పెన్షన్ల తో పాటు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి

**అక్షర కలం బీబీనగర్**



బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామంలో పెండింగ్ లో ఉన్న పాత పెన్షన్ల తో పాటు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ, రాఘవా పురం గ్రామ వార్డు సభ్యులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీబీనగర్ మండలం, రాఘవాపురం గ్రామంలో వితంతువులు, దివ్యాంగులు, బీడి కార్మికులు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి బాధితులు, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు, ఒంటరి మహిళలు, డయాలిసిస్ రోగులు, వయోవృద్ధులు మరియు వితంతువులు మొదలైన వర్గాల వారికి నెలవారి పెన్షన్లు ప్రభుత్వం అందిస్తున్న క్రమంలో ఈ వర్గాలకు చెందిన ప్రజలు ఆన్లైన్ /ఆఫ్లైన్ ద్వారా 60 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ కు వివరించారు. కాని నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పెన్షన్లు రావడం లేదని, తమరు పరిశీలించి, అర్హత కలిగిన వారికి పెన్షన్ మంజూరు చేయించి, లబ్ధిదారులను ఆదుకోగలరని వారు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవపురం గ్రామ వార్డు సభ్యులు జక్కినగేష్, దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బండారి అశ్విని, రాఘవేందర్ గౌడ్, బుయ్య పాండు, గుంటిమీది విజయ పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు...

**అక్షరకలం,చండూరు**





విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సోమవారం నాడు గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు లుగా పెద్ద కాన్వాయ్ గా చండూరు మున్సిపాలిటీ వీధుల్లో తిరుగుతూ... ప్రజలను పలకరించడంతో నిజంగా ముఖ్యమంత్రి మరియు మంత్రులు చండూరుకు వచ్చారా అన్నట్లుగా ప్రజలందరూ ఎంతో ఆసక్తితో తిలకించారు. కలెక్టర్, డీఈవో, ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది. స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ స్వపరిపాలన దినోత్సవం లో సీఎంగా సాయి విగ్నేష్, డిప్యూటీ సీఎం గా కె. చందు,మంత్రిగా బి సాయిరాం, హర్షవర్ధన్, ప్రతిపక్ష నాయకులుగా కె.సాయిరాం, వై ఈశ్వర్, కె ప్రదీప్, జే. శివప్రసాద్, కలెక్టర్‌గా ఏ శిరీష, జాయింట్ కలెక్టర్‌గా ఆర్ వర్షిత, ఆర్డీఓ గా కావ్య, డీఈవోగా బి. జయశ్రీ, ఎండి జోహా, కరస్పాండెంటుగా కె. దివ్య , హెచ్ఎం గా జి. యమునా జి. భార్గవి , తమ తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో 'థమ్స్ అప్' ఘరానా మోసం

**కస్టమర్ల కళ్లు గప్పి నకిలీ స్టిక్కర్ల దందా.!**

**ఫ్రీ ఆఫర్‌కు మంగళం.. సొంత స్టిక్కర్లతో**

**యజమాని అక్రమ దందా**

**వ్యాపారి మోసాన్ని పట్టించిన కంపెనీ రైడింగ్**

**జాగ్రత్త! మీరు కొనే బాటిల్‌పై స్టిక్కర్ చూశారా?**

**కొండమల్లేపల్లిలో బయటపడ్డ విస్తుపోయే మోసం**

**వినియోగదారులను దగా చేస్తున్న ట్రేడర్స్**

**సాయి మణికంఠ ట్రేడర్స్‌పై కొంపెనీ అధికారులు దాడి**

**పోలీసులకు ఫిర్యాదు**

**చర్యలు తీసుకోవాలంటున్న స్థానిక ప్రజలు**


**అక్షరకలం దేవరకొండ**



వినియోగదారుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని అక్రమంగా లాభం పొందాలనుకున్న ఒక వ్యాపారి గుట్టు రట్టయింది. సాఫ్ట్ డ్రింక్ కంపెనీ ఇచ్చే ఉచిత ఆఫర్లను వినియోగదారులకు చేరనివ్వకుండా, సొంతంగా స్టిక్కర్లు ముద్రించి మోసానికి పాల్పడుతున్న ఘటన కొండమల్లేపల్లిలో వెలుగుచూసింది.

**అసలేం జరిగిందంటే....**

ప్రముఖ సాఫ్ట్ డ్రింక్ సంస్థ 'థమ్స్ అప్' ప్రస్తుతం 2.5 లీటర్ల బాటిల్‌పై 200ఎం ఎల్ బాటిల్‌ను ఉచితంగా అందిస్తోంది. అయితే, కొండమల్లేపల్లిలోని సాయి మణికంఠ ట్రేడర్స్ యజమాని ఈ ఆఫర్‌ను వినియోగదారులకు తెలియకుండా దాచిపెట్టాడు. కంపెనీ బాటిల్‌పై ముద్రించిన ఆఫర్ వివరాలను కప్పివేస్తూ, తన సొంత స్టిక్కర్లను తయారు చేసి వాటిపై అతికించాడు. తద్వారా ఉచితంగా రావాల్సిన 200ఎశ్రీ బాటిల్‌ను ఇవ్వకుండా వినియోగదారులను దగా చేస్తున్నాడు.





**రంగంలోకి కంపెనీ ప్రతినిధులు...**

ఈ వ్యవహారంపై అనుమానం రావడంతో థమ్స్ అప్ కంపెనీ ప్రతినిధులు రహస్యంగా తనిఖీలు చేపట్టారు. సాయి మణికంఠ ట్రేడర్స్‌లో తనిఖీలు చేయగా, కంపెనీ స్టిక్కర్ల పైన నకిలీ స్టిక్కర్లు అతికించి ఉన్న బాటిళ్లను గుర్తించారు. దీంతో యజమాని చేస్తున్న ఘరానా మోసం బయటపడింది. దొంగ స్టిక్కర్ల బాగోతం బయటపడడంతో కంపెనీ ప్రతినిధులు వెంటనే మల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. వినియోగదారులను నిలువునా ముంచుతున్న ఇటువంటి వ్యాపార సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, సాయి మణికంఠ ట్రేడర్స్‌ను వెంటనే మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వినియోగదారులు ఏదైనా వస్తువు కొనేముందు ప్యాకింగ్, కంపెనీ ఆఫర్లను క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమానం వస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

# వెహికల్ చెకింగ్ పేరుతో వాహనదారుడు పై దాడి చేసిన ఖాకీలు

**ఆత్మకూరు (ఎం) అక్షర కలం**



మహబూబాద్ జిల్లా విఎస్ లక్ష్మపురం కి చెందిన ధర్మారం శ్రీశైలం గత 26వ తేదీ రాత్రి సుమారు 11.30 నుండి 12 గంటల మధ్యలో తన కారులో హైదరాబాద్ వెళుతుండగా యాదాద్రి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పరిధిలో వాహనాన్ని తనిఖీ అని ఆపిన ఆత్మకూరు (ఎం) స్టేషన్ కి చెందిన కానిస్టేబుళ్ళు సుధాకర్, లింగ్య నాయక్ సైదా వాహనదారునికి డ్రంక్ డ్రైవర్ టెస్ట్ చేయగా అంతనికి బ్రీత్ ఎనలైజర్ 0 చూపించిందని తెలిపిన బాధితుడు. పక్కనే ఉన్న మరో కానిస్టేబుల్ వాహనం పై ఉన్న నంబర్ ఈ చలాన్ చెక్ చేసి సుమారు 2600 రూ పెండింగ్ ఉన్నదని కట్టమని ఒత్తిడి చేయడంతో ఉదయం కడతాను నేను మా ఉరికి చావుకు వెళ్ళి మా అమ్మ తో కలిసి వస్తునని తెలిపినా అవేవి వినకుండా ఒత్తిడి చేసి బూతులు తిడుతూ కొట్టుకుంటూ నా వృషణాలపై తన్నారని అది చూసిన మా అమ్మ కిందికి వచ్చి విడిచివేయాలని ప్రాధేయ పడిన విడిచి పెట్టలేదని దీనితో మా అమ్మ సృహ తప్పి పడిపోయిందని బాధితుడు తెలిపాడు. నా పై దాడి చేసిన సుధాకర్ లింగ్యా నాయక్ సైదా సదరు కానిస్టేబుల్ ల పై అధికారులు చర్యలు తీసుకొని నాకు తగు న్యాయం చేయాలని సీఐ హనుమంత్ కి పిర్యాదు చేశారు.సీఐ హనుమంత్ మాట్లాడుతూ కానిస్టేబుళ్ళు సుధాకర్ లింగ్యా నాయక్ సైదా మరో కానిస్టేబుల్ పై చర్యలు తీసుకొని తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని బాధితుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్, దళిత బహుజన నాయకులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం


**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

తెలంగాణ రాష్ట్ర గనులు భూగర్భ శాఖ విభాగంలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన సర్వేయర్ పోస్ట్ లకు దరఖాస్తులు చేసుకోవాలని గనులు భూగర్భ శాఖ సంచాలకులు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు, ఇతర వివరాలు నుంచి సమాచారం పొందగలరని, ఈ దరఖాస్తులు స్వీకరించడానికి ఈనెల 5 వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. కావున అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు పొంది అప్లై చేసుకోవాలని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలున్నట్లయితే లేదా దరఖాస్తులు సమర్పణ కై సంచాలకులు, గనులు భూగర్భ శాఖ కార్యాలయం 2 వ అంతస్తు, బూరుగుల రామకృష్ణారావు (బి ఆర్ కే ఆర్) భవన్ ట్యాంకుబండ్ హైదరాబాద్ నందు సంప్రదించాలని తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన టీఎన్‌జీఓస్ ఉద్యోగులు

**ఎల్లారెడ్డి, మార్చి-2(అక్షర కలం)**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి ప్రశాంత్ గౌడ్ తో పాటు వార్డు కౌన్సిలర్లకు తెలంగాణ నాన్ -గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్‌జీఓస్) ఎల్లారెడ్డి యూనిట్ ఆధ్వర్యంలో ఘన సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్ శ్రీ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి ప్రశాంత్ గౌడ్ నాయకత్వంలో ఎల్లారెడ్డి పట్టణం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల విస్తరణ




ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ఉద్యోగుల తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ను వారు సన్మానించారు. ఈ కార్యక్రమానికి టీఎన్‌జీఓస్ ఎల్లారెడ్డి యూనిట్ అధ్యక్షులు లచ్చిగారి మహిపాల్, కార్యదర్శి శరణ్ కుమార్,యూనిట్ కోశాధికారి రవీందర్, ఉపాధ్యక్షులు రాజా గౌడ్ శ్రీకాంత్, మహిళా ఉపాధ్యక్షురాల వసంత లక్ష్మి, మహిళా సంయుక్త కార్యదర్శి స్వాతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రంగుల విందు.." స్నేహాల పొందు"

## వసంత కోకిల 'హోలీ'!

**అక్షరకలం నల్గొండ**

ప్రకృతి పులకించే వసంత కాలంలో, రంగుల కేరింతలతో వచ్చే పండుగ హోలీ. కులమతాలకు అతీతంగా, చిన్నా పెద్దా తేడా లేకుండా అందరినీ ఏకం చేసే ఈ పండుగ కేవలం రంగుల ఆట మాత్రమే కాదు.. మనసుల కలయిక కూడా.

**హోలీ వెనుక ఉన్న కథాంశం..**

హోలీ అంటే చెడుపై మంచి సాధించిన విజయం. హిందూ పురాణాల ప్రకారం, విష్ణు భక్తుడైన



ప్రహ్లాదుడిని సంహరించాలని చూసిన హోలిక అనే రాక్షసి చివరకు మంటల్లో కాలిపోతుంది. అందుకే పండుగ ముందు రోజు రాత్రి 'హోలిక దహనం' చేస్తారు. ఇది మనలోని అరిషడ్వర్గాలను, ప్రతికూల ఆలోచనలను దహనం చేయాలని సూచిస్తుంది.

**ప్రకృతి సిద్ధమైన రంగులు - ఆరోగ్యం..**

పూర్వం హోలీ రంగులను మోదుగ పూలు, పసుపు, కుంకుమ, వేప ఆకులతో తయారు చేసేవారు.

**మోదుగ పూలు : ఇవి వేసవి తాపాన్ని తట్టుకునే శక్తిని ఇస్తాయి.**

పసుపు : చర్మ వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. ప్రస్తుతం వాడుతున్న రసాయన రంగుల పట్ల జాగ్రత్త వహించి, సహజసిద్ధమైన రంగులను ఎంచుకోవడం మేలు.

**సామాజిక ఐక్యత....**

హోలీ పండుగ రోజున పాత కక్షలను, కోపతాపాలను మర్చిపోయి ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఆలింగనం చేసుకుంటారు. 'మురికిగా అనిపించినా ఫర్వాలేదు.. ఇది హోలీ' (బురా న మానో హోలీ హై) అనే నినాదంతో శత్రువులను కూడా మిత్రులుగా మార్చుకునే అద్భుతమైన అవకాశం ఈ పండుగ.

**చిట్కాలు...**

రంగులు ఆడుకోవడానికి ముందు చర్మానికి కొబ్బరి నూనె లేదా మాయిశ్చరైజర్ రాసుకోండి. కళ్ళలోకి రంగులు వెళ్లకుండా సన్ గ్లాసెస్ ధరించండి. రంగుల ఆటలో నీటిని వృధా చేయకుండా 'డ్రై హోలీ'కి ప్రాధాన్యత ఇవ్వండి. వసంత కాలపు రాకను చాటుతూ, జీవితంలో కొత్త రంగులను నింపే ఈ హోలీ పండుగ అందరి ఇళ్లలో ఆనందాన్ని నింపాలని కోరుకుందాం.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఉచితాలపై 'సుప్రీం' భేతాళ ప్రశ్నలు

విసుగులేని విక్రమార్కుని వలే సుప్రీం కోర్టు మరొక మారు ఉచితాల భేతాళుని శవాన్ని భుజాన వేసుకుని బయలుదేరింది. ఫిబ్రవరి 19న ఒక పిటిషన్‌పై విచారణ సందర్భంగా, ప్రభుత్వాలు ఉచితాలను విచక్షణా రహితంగా ఎందుకు ప్రకటిస్తున్నాయి? ఎన్నికల ముందు ఆ పని ఎందుకు చేస్తున్నాయి? అర్హులైన పేదలకే గాక కొన్నింటిని అందరికీ చేయటం ఎందుకు? రెవెన్యూ లోటు పెరుగుతున్నా లెక్క చేయరా? ఇట్లా చేస్తూ పోతే అభివృద్ధి మాటేమిటి? ఇంతకన్నా ఉపాధి అవకాశాలు పెంచటం మంచిది. కదా? అని ప్రశ్నల పరంపరను గుక్క తిప్పుకోకుండా సంధించింది. పెట్టుబడి సేవలు గృహోపకరణాలు ఎలక్ట్రానిక్స్ న్యాయమూర్తులను విసుగులేని విక్రమార్కులనటం ఎందుకంటే, ఇదే అంశంపై వేర్వేరు న్యాయమూర్తులు హైకోర్టుల నుంచి సుప్రీం కోర్టు వరకు ఇటీవలి సంవత్సరాలలో ఎన్నిసార్లు ప్రశ్నలు వేసారో లెక్కలేదు. అట్లా వేస్తూ వారికీ గుక్క తిరగలేదు. ఇపుడు వీరికీ తిరగలేదు. కాని వారికి ఎప్పుడు, ఏ ప్రభుత్వం నుంచి, ఏ రాజకీయ పార్టీ నుంచి సమాధానం వచ్చినట్లు లేదు. ఎవరైనా 'పరిశీలిస్తాం' అన్నారేమో తెలియదు. విచిత్రం ఏమంటే, ఉచితాలు ఒక పరిమితికి మించి సరికాదని, కేంద్రంలో, రాష్ట్రాలలో పలు మార్లు అధికారం నెరపిన లేదా ఇంకా పాలిస్తున్న బిజెపి, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలతో సహా అనేక పక్షాలన్నాయి. ఆర్థిక నిపుణులు, మేధావుల మాట చెప్పనక్కరలేదు. అయినప్పటికీ తిరిగి అవే పార్టీలు ప్రతి ఎన్నికలో పరస్పరం పోటీపడి డజన్లకొద్దీ ఉచితాలను వేర్వేరు వర్గాలను వెతికి మరీ ప్రకటించటం అందరం చూస్తున్నాం. న్యాయమూర్తులు గమనించటం లేదనుకోలేము. అట్లా ప్రకటించటానికి కారణం ఏమిటో కూడా ఆయా పార్టీలు, ప్రజలతోపాటు న్యాయమూర్తులకు కూడా తప్పక తెలిసే ఉంటుంది. అయినా ఎందుకు ప్రశ్నిస్తున్నట్లు? మరిన్ని కనుగొనండి సినిమా టిక్కెట్లు ఆరోగ్య ఉత్పత్తులు ఈ–పేపర్ సబ్‌స్క్రిప్షన్ చాశ్రీంశీ =ఖు౧ – తెలుసుకొని నడుచుకుంటేనే మనుగడ భేతాళ కథలు ఎట్లా నడుస్తాయో మనకు తెలుసు. విక్రమార్కుడు చెట్టుపైకెక్కి భేతాళుని శవాన్ని భుజంపై వేసుకుని నడవటం మొదలుపెట్టగా, ఆ శవం, "ఓ రాజా, నీకు అలసట లేకుండా ఉండేందుకు ఒక కథ చెప్తాను వినమంటుంది. ఆసక్తికరంగా సాగే ఆ కథ చెప్పిన తర్వాత విక్రమార్క రాజుకు కొన్ని ప్రశ్నలు వేస్తుంది. వాటికి సమాధానం తెలియకపోతే పరవాలేదు. కాని తెలిసీ చెప్పనట్లయితే ఆయన తలవేయ ముక్కలువుతుంది సుమా అని హెచ్చరిస్తుంది. విక్రమార్కుడు గొప్ప రాజు కావటమేగాక మేధావి, సూక్ష్మబుద్ధి. భేతాళుని ప్రశ్నలకు తేలికగా సరైన సమాధానాలు చెప్తారు. ఆ విధంగా రాజుకు మౌనభంగం కలగటంతో భేతాళుడు శవంతో సహా చెట్టెక్కుతాడు. అపుడు భారత దేశపు న్యాయమూర్తులు చెట్టుపై నుంచి శవాన్ని దింపేందుకు విసుగులేకుండా తిరిగి బయలు దేరుతారు. ఇదంతా లేనిదే ప్రజాస్వామ్యపు కథలు ఇక ఉండవు కదా. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ స్థానిక పర్యాటకం బహుమతి వస్తువులు చాశ్రీంశీ =ఖు౧ – రాజకీయ కక్ష.. చేయని నేరానికి శిక్ష-చా౦జవతీఅంవఏవత్ ఉచితాల కథపై భేతాళుడు కోర్టులను ఏమి ప్రశ్నలు అడిగేదీ మనం చెప్పలేము. కాని పలానవి అడగవయ్యా అని మనం భేతాళునికి ఒక జాబితా ఇద్దాము. అవి సుమారు ఈ విధంగా ఉండవచ్చు. అయ్యా న్యాయమూర్తుల వారూ, మీరో ఇతర న్యాయమూర్తులో ఇటువంటి ప్రశ్నలనే మళ్లీ మళ్లీ వేస్తున్నారు గదా; అంతవరకు బాగానే ఉన్నది గాని, అసలు ఇన్నిన్ని ఉచితాల ప్రకటన ఎందుకు జరుగుతున్నదని మీ కనిపిస్తున్నది? అది సరికాదని, ఆర్థిక పరిస్థితిపై, అభివృద్ధిపై ప్రభావం చూపుతున్నాయని వివిధ పార్టీలు అంగీకరిస్తూనే ఆ పని ఎందువల్ల చేస్తున్నాయి? అర్హులైన వారికి సంక్షేమాలను మీరు సైతం కాదనటం లేదు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు ఉండిన సంక్షేమ రాజ్య భావనకు అనుగుణంగా అర్హత గల వర్గాలకు మాత్రమే ఉచితాలు లేదా రాయితీలు, రిజర్వేషన్లు వంటివి ఉండేవన్నది తెలిసిందే. ఆ దశ నుంచి కాలం గడిచినా కొద్దీ, క్రమక్రమంగా విచక్షణా రహితమైన ఉచితాల దశలోకి దేశం ఎందుకు ప్రయాణించింది? ప్రభుత్వాలు, పార్టీలు దేశాన్ని ఆ దశలోకి తీసుకు వెళ్లటానికి గల కారణాలు ఏమిటి? ఆ కొత్త దశ ఎపుడు, ఎందుకు వచ్చినట్లు? మరిన్ని కనుగొనండి ఆధ్యాత్మిక వస్తువులు ఫ్యాషన్ దుస్తులు కెరీర్ గైడెన్స్ చాశ్రీంశీ =ఖు౧ – కుట్ర రాజకీయాలపై గొడ్డలిపెట్టు న్యాయమూర్తులకు భేతాళుడు వేయవలసిన ప్రశ్నలలో ఇవి ఒక విధమైనవి. అవి ఇంతవరకు జరుగుతున్న వాటికి సంబంధించినవి. రెండవ విధమైనవి భవిష్యత్తుకు సంబంధించి. ఇపుడు కనిపిస్తున్న ఈ పరిస్థితులలో వారు లేవనెత్తిన వివిధ ప్రశ్నల దృష్ట్యా మునుముందు జరగవలసిందేమిటి? విచక్షణా రహితమైన ఉచితాలు నిలిచిపోయేందుకు ప్రభుత్వాలు, పార్టీలు ఏమి చేయాలి? ఏ విధంగా? ఈ విషయమై కోర్టులు సూచనలు చేయటం మినహా తీర్పులు చెప్పటం, ఆదేశాలు జారీ చేయటం చట్టప్రకారం వీలయేది కాదు. కాని న్యాయమూర్తులు వ్యాఖ్యానాలు చేయగలరు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యాన అన్ని ప్రభుత్వాలు, పార్టీలు కూర్చుని సమాలోచనలు జరపవలసిందిగా సూచించవచ్చు. ఆ మార్గంలో పరిష్కారం లభిస్తుందనే హామీ లేదు. కాని కనీసం సందేశంలో ఒక చర్చ జరుగుతుంది. ఇంతకుముందు ఇతరత్రా రెండు సూచనలు వచ్చాయి. ఎన్నికల మేనిఫెస్టోలను ఎన్నికల సంఘం పరిశీలించి అసాధ్యమైన వాటిని నియంత్రించాలన్నది ఒకటి. కోర్టులు ఆ పని చేయాలన్నది రెండు. ఇవిగాక, అధికారపార్టీలు అమలు జరపని హామీలను ప్రశ్నిస్తూ అపుడపుడు పౌరులు కోర్టులకు వెళుతున్నారు. మరిన్ని కనుగొనండి మహబూబ్‌నగర్ వార్తలు సినిమా సమీక్షలు బిజినెస్ సేవలు కాని ఈ అన్ని విషయాలలోనూ ఎన్నికల సంఘం, కోర్టులు నిస్సహాయతను ప్రకటిస్తూ రావటం తెలిసిందే. అందుకు తమకు అధికారాలు లేవన్నది అవి చెప్తున్నమాట. అది నిజమే కూడా. ఇదంతా గాక ఇటీవల మరొకటి కనిపిస్తున్నది. యథేచ్ఛగా హామీలివ్వటం, అవి అమలు కాకపోవటం, అవసరమైన అభివృద్ధిపరమైన, వాటికి నిధులు లేవని ప్రభుత్వాలు చెప్తుండటంతో ప్రజలకు పరిస్థితి క్రమంగా బోధపడుతున్నది. దానితో అక్కడక్కడ ప్రజల నుంచే తమకు ఉచితాలు అక్కరలేదు పనులు జరగాలనే మాట వినవస్తున్నది. ఆలోచనాపరులు, అటువంటి సంస్థలు ఈ ధోరణిని ఒక అవకాశంగా తీసుకుని ప్రజలను క్రమంగా కదిలిస్తూ, పిచ్చి పిచ్చి ఉచితాలను, పంపిణీలను ఆపివేసి అవసరమైన అభివృద్ధి జరపాలంటూ ప్రభుత్వాల పై ఒత్తిడి చేసినట్లయితే ఉపయోగం ఉండవచ్చునా? ఖచ్చితంగా చెప్పలేము. కాని అది ఒక అవకాశం కాగలదు. మనం ప్రస్తావించుకున్న కథలో భేతాళుడు చేసిన హెచ్చరిక ఒకటున్నది. తన ప్రశ్నలకు సమాధానాలు తెలిసీ చెప్పనట్లయితే విక్రమార్క రాజు తల వేయి ముక్కలవుతుందని. కనుక, ఆ ప్రమాదాన్ని నివారించేందుకు న్యాయమూర్తుల పక్షాన మనం కొన్ని సమాధానాలు చెప్పుకునేందుకు ప్రయత్నిద్దాము. స్వాతంత్ర్య సాధన సమయంలో సంక్షేమ రాజ్య భావన వెనుక అప్పటి సామాజిక, ఆర్థిక పరిస్థితులుండేవి. స్థూలంగా చెప్పాలంటే అప్పటి పేదరికం, వెనుకబాటుతనం. అందుకు గురవుతున్న వర్గాలు నెమ్మదిగా పురోగమించేవరకు వారికి ప్రభుత్వాల నుంచి చేయూత తప్పనిసరి అనే ఆలోచనలు. ఒకవైపు ఆ పని జరుగుతూనే మరొక వైపు దేశాన్ని అన్ని విధాలుగా నికరంగా అభివృద్ధి చేయాలని, అట్లా జరిగినట్లయితే ఆ ఫలాలు నిమ్నవర్గాలకు కూడా అందుబాటులోకి వచ్చినా కొద్దీ రాగల కాలంలో వారికి చేయూతల అవసరం తగ్గుతూ పోతుందన్నది అంచనా. ఉచితాలు అక్కరలేకుండా వాళ్లను తమ కాళ్లపై నిలిచేట్లు చేయడమన్నమాట. మరిన్ని కనుగొనండి ప్రాంతీయ వార్తలు లైఫ్ స్టైల్ జిల్లా వార్తలు కాని ప్రభుత్వాలు తమ అభివృద్ధి బాధ్యతలలో వరుసగా విఫలమవుతూ పోయాయి. అది చాలదన్నట్లు పరిపాలనా వైఫల్యాలు, అవినీతి, బంధుప్రీతి, ధనిక వర్గాలకు అనుకూలమైన విధానాలు అంతటా కనిపించాయి. అటువంటి పరిస్థితులలో సహజంగానే పేదరికం, వెనుకబాటుతనం నిర్మూలనలు నత్తనడకనసాగాయి. అది ఆ వర్గాలలో అసంతృప్తిని పెంచసాగింది. నిరసనలు పెరగటం మొదలైంది. వీటి ఫలితంగా అధికార పక్షాలు ఓడటం కనిపించింది. సమస్య ఏమంటే, వారు కనీసం అప్పటికైనా మేల్కొని తమ విధానాలను, ఆచరణను మార్చుకుని ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది. కాని అందుకు బదులు, తమ స్వార్థాలను యధావిధిగా కొనసాగించారు. ప్రజాస్వామ్యంలో చైతన్యాలు, ఓటు హక్కు అన్నవి మార్చలేనివి గనుక, ప్రజలు వాటిని ఉపయోగించి తమను ఓడిస్తుండటంలో ఆందోళన మొదలైంది. స్వాతంత్ర్య సమయపు సంక్షేమ రాజ్య భావన, కాలం గడిచిన కొద్దీ విచక్షణారహితమైన ఉచితాల దశలోకి ప్రవేశించటానికి మూలం సరిగా ఇక్కడ ఉంది. అధికారం కోసం గెలవాలి గనుక, గెలిచేందుకు ఓట్లు అవసరం గనుక, ఓట్లు సంపాదించేందుకు ప్రజలకు పోటా పోటీగా ఉచితాల ఆశలు చూపించటం మొదలుపెట్టారు. ఆర్థికశక్తి అందుకు తగినట్లు ఉండదు గనుక సహజంగానే ఆ ప్రభావం ఆర్థికరంగంపై, అభివృద్ధిపై పడటం మొదలైంది. అయినప్పటికీ ఆ వలయంలో చిక్కుకున్న పార్టీలు వెనుకకు పోలేక, ముందుకు పోలేక ఉన్నాయి. విక్రమార్కుని నుంచి ఈ సరైన సమాధానాలు విన్న భేతాళుడు వెంటనే శవంతో సహా తిరిగి చెట్టెక్కాడు.

# శిశు సంరక్షణకు ప్రాధాన్యం

## వయోవృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### మహిళా ప్రాంగణంలోని శిశు గృహం, ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..

జిల్లాలో చిన్నారుల సంరక్షణ, దత్తత ప్రక్రియ వేగవంతం చేయడం మరియు వయోవృద్ధుల సంక్షేమ సేవలను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం మహిళా ప్రాంగణంలోని శిశు గృహ కేంద్రం మరియు ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సేవలపై ఆరా తీసి, వృద్ధులకు అందుతున్న సదుపాయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న ఏడుగురు చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న పోషకాహారం (ఫీడింగ్), వైద్య సేవలు తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల దత్తత ప్రక్రియపై విచారణ చేయగా, దత్తత ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. శిశు గృహం ద్వారా చిన్నారులకు మంచి ఆరోగ్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనిఅధికారులకు సూచించారు. చిన్నారుల అవసరాలకు సంబంధించిన ఏవైనా అంశాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం అక్కడే నిర్వహిస్తున్న వయోవృద్ధుల డే కేర్ (ప్రణామ్) సెంటర్‌ను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా వయోవృద్ధులకు అందుతున్న సేవలపై అక్కడున్న వృద్ధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారు ఎప్పటి నుంచి కేంద్రానికి వస్తున్నారు, ఏర్పాట్లు ఎలా ఉన్నాయి, రోజువారీ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తున్నారు అనే అంశాలపై ఆరా తీశారు. వృద్ధులు మాట్లాడుతూ, డే కేర్ సెంటర్‌లో క్యారం, చెస్, పత్రికలు, టీవీ వంటి సదుపాయాలు ఉండటంతో సంతోషంగా సమయం గడుపుతున్నామని, భోజనానికి ఇంటికి వెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారు ఆహ్లాదకరంగా సమయం గడపడానికి డే కేర్ ప్రణామ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వృద్ధులు ఈ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డే కేర్ సెంటర్‌లోని మెంబర్షిప్ రిజిస్టర్, విజిటర్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సెంటర్‌ను సందర్శించే వయోవృద్ధులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా డే కేర్ సెంటర్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, మరింత మెరుగైన సేవలు అందించాలని, ఫిజియోథెరపీ సామగ్రి అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, డిసిపి రత్నం, మేనేజర్ మొగులయ్య, సఖి సీఏ కల్పన, డే కేర్ సిబ్బంది దీప, జయశ్రీ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి......

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..

ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ల ఉమహారతి తో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనిరింగ్, వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, డి డబ్ల్యు ఓ, డి సి ఎస్ ఓ, పశుసంవర్ధక, శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి లో 56 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అర్జి దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు .

# నిమ్జ్ లో మౌలిక వసతుల కల్పన కు కసరత్తు

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



నిమ్జ్ లో మౌలిక వసతులు కల్పించే ఎస్ఆర్అర్ కన్స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటివరకు సేకరించిన భూములను అప్పగించాలని కలెక్టర్ సూచించారు. లే అవుట్ అభివృద్ధి చేసేందుకు వీలుగా పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. లే అవుట్ ప్రకారం రోడ్లు, ఇతరత్ర మౌలిక వసతులు కల్పించేందుకు సేకరించిన భూముల్లో హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గతంలోనే భూములు తీసుకుని రైతులకు నష్ట పరిహారం చెల్లించామని కానీ మొన్నటివరకు ఆ భూముల్లో పనులు చేపట్టకపోవడంతో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఇచ్చామని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు చేపట్టనుండటం తో ఇకపై పంటలు వేయకుండా చూడాలని, ఐదివరకే పంటలు వేసి ఉంటే కోతలు పూర్తయ్యే వరకు వేచి చూడాలన్నారు. సర్వే ఎలాంటి ఆటంకాలు లేకుండా శాంతియుత వాతావరణం లో నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సర్వే సందర్భంగా వేసిన హద్దు రాళ్ళను రైతులేవరూ తొలగించవద్దని, అలా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ లు మాధురి, పాండు లతో పాటు టీజిఐఐసి జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

# పిల్లలకు మానసిక ఆరోగ్యం అవసరం

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 02:



పిల్లలకు మానసిక ఆరోగ్యం అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలోని జిల్లా అదనప కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, వైద్య శాఖ అధికారులతో కలిసి కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, పిల్లలలో మానసిక పరివర్తన కలుగజేయడం, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడం, పౌష్టికాహారం, జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవడం అలవాటు చేయాలని తెలిపారు. మానసిక ఆరోగ్యంలో భాగంగా ఎలాంటి సందేహాలున్న 14416 నంబర్ లో సంప్రదించినట్లయితే ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురవుతున్నా, పరీక్షలకు భయపడుతున్న ఉచిత కౌన్సిలింగ్ ద్వారా టెలిమేడ్ మానస్ కార్యక్రమంలో భాగంగా సేవలు పొందవచ్చని తెలిపారు. ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, సంపత్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లాలోని ఆర్ బి ఎస్ కే వైద్యులు పాల్గొన్నారు.

# శ్రీపాద రావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

మందమర్రి, మార్చి 02 అక్షర కలం ప్రతినిధి:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. సోమవారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను పురస్కరించుకొని, జయంతి వేడుకలకు ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాద రావు అని, ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, పర్సనల్ డిజిఎం అశోక్, సిఎంఓఏఐ జాయింట్ కార్యదర్శి రవి, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, ఏఐటీయూసీ జిఎం స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ పాల్గొన్నారు.

# కామదహణం చేసిన ముదిరాజులు

అక్షర కలం సిద్దిపేట మార్చి 0:2



చిన్నకోడూర్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ముదిరాజులు కాముని జాగిరీ ఆటలు ఆడుకొని ఆటపాటలతో వాడవాడలా కోలలతో ఆడుకొని ముదిరాజ్ సంఘం చౌరస్తాలో కామదహణం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ పురాణాల చరిత్ర ప్రకారం తారకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ వరము చేత పార్వతీ పరమేశ్వరులకు కలిగిన కుమారుడివల్ల మరణం సంభవించాలి తప్ప ఇతరులు ఎవరైనా సరే తారకరుని సంమారించలేరని వరము పొంది అట్టి వరం చేత దేవతలను మునులను చిత్రహింసలకు గురి చేస్తూ హింసించే వాడని తారకాసురుని సోమవారం జరగాలంటే శివపార్వతుల కళ్యాణం జరపాలని ఉద్దేశంతో ధ్యానంలో ఉన్న పార్వతి మాత పైకి మహాదేవుని దృష్టి మళ్లించడానికి దేవతలందరూ మన్మధున్ని వేడుకోగా సర్వజగతులకు ఉపదేశిస్తున్న మహాదేవుని పైన మన్మధ బాణం ప్రయోగించగా కోపోద్రిక్తుడైన పరమశివుడు ముక్కంటితో మన్మధుణ్ణి భస్మం చేశాడని ఆ చరిత్ర ఆధారంగా మానవుల మనసులోని కోరికలు దహించాలని ఉద్దేశంతో కామ దహన కార్యక్రమాలు జరుపుకుంటారని అందులో భాగంగానే ఆదివారం రాత్రి కామ దహనం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు కుదేళ్ల దశరథం దయ్యాల శ్రీనివాస్ పరకపెల్లి ప్రసాద్ ఉప్పర బోయిన సాయిలు కొన్నె రాజు ఇంకా ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు, ఆనందాలు, విజయాలు నింపాలి..

## వంగ రాజేశ్వర్ రెడ్డి

అక్షర కలం సిద్దిపేట మార్చి 02:


సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు, ఆనందాలు, విజయాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ఆత్మీయతకు, ఐక్యతకు, స్నేహానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో భేదాభిప్రాయాలు, ద్వేషాలు దూరమై ప్రేమ, సౌభ్రాతృత్వం పెంపొందే పండుగ హోలీ అని అన్నారు. ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకున్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని గుర్తుచేస్తూ సహజ రంగులు, ఈకో–ఫ్రెండ్లీ రంగులతోనే హోలీ జరుపుకోవాలని సూచించారు. రసాయన రంగుల వాడకం వల్ల చర్మ, కళ్ల సమస్యలు తలెత్తే అవకాశముందని



తెలిపారు. నీటి వృథాను తగ్గిస్తూ, బాధ్యతాయుతంగా పండుగను నిర్వహించాలని పిలుపునిచ్చారు. చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రంగులు కళ్లలో పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సామాజిక సమగ్రతను పెంపొందించేలా, పరస్పర గౌరవంతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ హోలీ పండుగ మీ కుటుంబ సభ్యులందరి మధ్య ప్రేమానురాగాలను మరింత బలపరచాలని, ప్రతి ఇంటిలో నవ్వులు నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# విశాఖలో టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో ఫ్యాన్స్‌కి ఎంట్రీ ఫ్రీ..!

ఐపీఎల్, టీ20, వరల్డ్ కప్ మ్యాచ్‌లు చూసే క్రికెట్ అభిమానులతో పాటు సినీ స్టార్స్ ఫ్యాన్స్‌కి మరో గుడ్ న్యూస్. వెండితెరపై హీరోలుగా కనిపించే సినిమా హీరోలు అంతా కలిసి ప్రతీ సంవత్సరం సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పేరుతో గ్రౌండ్‌లో కనిపిస్తారు. ఏటా జరిగినట్లుగానే ఈసారి కూడా సీసీఎల్ ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం మధురవాడ ఏసీఏ – వీడీసీఏ స్టేడియంలో ఈనెల 28, మార్చి 1 వ తేదీల్లో టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రముఖ సినీ హీరోలు శ్రీకాంత్, తరుణ్ తెలిపారు. ఈసందర్భంగా మరోసారి సినీ స్టార్స్ అందరిని చూడటానకి అభిమానులు సిద్ధం కావాలని, స్టార్ జట్లలో ఏ టీమ్ లీగ్ విజేతగా నిలుస్తుందో చూడాలని సినీ హీరోలు పిలుపునిచ్చారు. సినిమాల్లో కనిపిస్తూ ప్రేక్షకుల్ని మెప్పించే టాలీవుడ్ హీరోలు, నటులు తెరపైనే కాదు రియల్ లైఫ్‌లో కూడా హీరోల్లాగానే పేరు తెచ్చుకుంటున్నారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పేరుతో టాలీవుడ్‌కి చెందిన యంగ్ హీరోలు, నటులు అంతా కలిసి క్రికెట్ మ్యాచ్‌లు ఆడతారు. అయితే ఇది అభిమానుల్ని రంజిపజేయడంతో పాటు ఈ మ్యాచ్ ల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద పిల్లల చదువు, సీఎం సహాయ నిధి, దాతృత్వ కార్యక్రమాలకు వినియోగిస్తారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా విశాఖపట్నంలో ఈ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ శనివారం నుంచి జరగనుంది. దీంతో వైజాగ్ సిటీ మరోసారి సినిమా అభిమానులు, క్రికెట్ ఫ్యాన్స్‌కి వేదికగా మారబోతోంది. అయితే ఓ మంచి ఉద్దేశంతో సినీ నటులు చేపడుతున్నఈ క్రీడా సంబరాన్ని ఈసారి బాగా నిర్వహించి అంతర్జాతీయ స్పోర్ట్స్ హబ్ గా విశాఖను తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈనెల 28 నుండి మార్చి 1వ తేది వరకు అంటే రెండు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. సెలబ్రిటీ లీగ్ ను వీక్షించే అవకాశాన్ని విశాఖ ప్రజలు ఉచితంగా తిలకించే వినియోగించుకోవాలని కోరారు.హోటల్ డాల్ఫిన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిగతా హీరోలు సుధీర్ బాబు, ఓంకారం, అశ్విన్ బాబు, అయ్యప్ప శర్మ, ప్రిన్స్, ఖయ్యూం, ప్రభు, ఈటీవీ ప్రభాకర్, నిఖిల్, సామ్రాట్, వెల్లడించారు.



# ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ విజయం

సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు చేసింది. తాజాగా న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో 4 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గ్రూప్ 2లో సెమీస్ రేసు ఇంకా ఆసక్తికరంగా మారింది. కివీస్ నిర్దేశించిన 160 పరుగుల టార్గెట్?ను ఇంగ్లాండ్ 6 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లో ఛేదించింది. టామ్ బంటన్ (33 పరుగులు) రాణించాడు. విల్ జాక్స్ (32 పరుగులు), రెహాన్ అహ్మద్ (19 పరుగులు, 7 బంతుల్లో) చివర్లో మెరుపులు మెరిపించడంతో ఉత్కంఠ పోరులో ఇంగ్లిష్ జట్టు విజయం సాధించింది. కివీస్ బౌలర్లలో రచిన్ 3, మ్యాట్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, గ్లెన్ ఫిలిప్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో కివీస్ సెమీఫైనల్ అవకాశాలు అత్యంత సంక్లిష్టం అయ్యాయి. సూపర్ 8లో ఒక్కో విజయం, ఓటమి (మరో మ్యాచ్ రద్దు)తో న్యూజిలాండ్ మూడు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ ఫలితంతో పాకిస్థాన్ సంతోషంగా ఉంది. కివీస్ ఓడడంతో పాక్? సెమీస్? రేస్?లో ఉంది. రేపు శ్రీలంకతో జరగనున్న మ్యాచ్?లో పాక్ భారీ తేడాతో నెగ్గితే సెమీస్?కు అర్హత సాధిస్తుంది. ప్రస్తుతం కివీస్ రన్?రేట్ ం1.390 (3 పాయింట్లు)తో ఉండగా, పాకిస్థాన్ –0.461 (1 పాయింట్) మూడో ప్లేస్?లో ఉంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (39 పరుగులు), టిమ్ (35 పరుగులు) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్ తలో 2, లియామ్ డాసన్ 1 వికెట్ దక్కించుకున్నారు. తొలుత బౌలింగ్ అనంతరం బ్యాటింగ్?లో అదరగొట్టిన విల్ జాక్స్?కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రస్తుత టోర్నీలోనే ఈ అవార్డును విల్ జాక్స్ మూడుసార్లు అందుకోవడం విశేషం. దీంతో సింగిల్ టీ20 వరల్డ్?కప్? ఎడిషన్?లో అత్యధికసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్న రెండో క్రికెటర్?గా సికందర్ రజాతో సమానంగా నిలిచాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ ఆల్?రౌడండర్ షేన్ వాట్సన్ టాప్?లో ఉన్నాడు.

# జట్టులో చేరనున్న రింకు సింగ్

టీమ్ఇండియా యంగ్ క్రికెటర్ రింకు సింగ్ జట్టుతో చేరనున్నట్లు తెలుస్తోంది. అనారోగ్యంతో శుక్రవారం తన తండ్రి మరణించారు. దీంతో రింకు తన సొంత ఊరికి వెళ్లాడు. అయితే రింకు మళ్లీ జట్టుతో చేరనున్నట్లు బీసీసీఐ వర్గాలు జాతీయా మీడియాతో వెల్లడించాయి. దీంతో తండ్రి చనిపోయిన మరుసటి రోజే దేశం కోసం ఆడేందుకు సిద్ధమైన రింకుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ఆయన కుటుంబానికి ధైర్యం ఇవ్వాలంటూ దేవుడిని ప్రార్థిస్తున్నారు. కాగా, ఇటీవల అనారోగ్యానికి గురైన రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. దీంతో రింకు రీసెంట్?గా అత్యవసర పరిస్థితుల్లో జట్టును వీడాడు. అయితే బుధవారం సాయంత్రానికి భారత్ శిబిరంలో చేరాడు. కాని జింబాబ్వే మ్యాచ్?లో బరిలో దిగే ఛాన్స్ రాలేదు. అయితే శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో ఖాన్?చంద్ తుది శ్వాస విడిచారు. ఇవాళ మధ్యాహ్నం అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ఇక ఆదివారం భారత్ కీలక మ్యాచ్ ఆడనుంది. ఈ వరల్డ్?కప్?లో సెమీస్ చేరాలంటే వెస్టిండీస్?తో మ్యాచ్?లో తప్పక నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో రింకు జట్టులోకి వస్తున్నాడు. అతడికి తుది జట్టులోనూ చోటు దక్కే ఛాన్స్ ఉంది. కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. కొంతకాలంగా ఖాన్?చంద్ అడ్వాన్స్?డ్? స్టేజ్ లివర్ క్యాన్సర్?తో పోరాడుతున్నారు. ఇటీవల ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. గత నాలుగు రోజులుగా వెంటిలేటర్?పై ఉన్న ఆయన శుక్రవారం ఉదయం కన్నుమూశారు.రింకు తండ్రి ఖాన్?చంద్ సింగ్ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ కార్మికుడిగా పనిచేశారు. కొడుకు క్రికెట్?లోకి వచ్చిన తర్వాత కూడా కొంతకాలం అదే ప్రొఫెషన్?లో కొనసాగారు. సింపుల్?గా ఉండేవారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే రింకు క్రికెటర్ అయ్యాక సిలిండర్ డెలివరీ ఉద్యోగం మానేయాలని తన తండ్రిని పలుమార్లు కోరాడట. కానీ, దానికి ఆయన అంగీకరించలేదు. తన కుటుంబాన్ని పోషించడానికి, తన పిల్లలకు మంచి జీవితం అందించడానికి ఖాన్?చంద్ చాలా కృషి చేశారు. సపోర్ట్?గా నిలిచారు.మరోవైపు టీమ్ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్,

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA

# దురంధర్ పార్ట్2 విడుదలకు సిద్ధం

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివేంజ్' విడుదలకు సిద్ధమవుతోంది. అయితే ఈ సినిమా రన్ టైమ్ వివరాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సినిమా నిడివి 220 నిమిషాలుగా ఉన్నట్లు సమాచారం. అంటే ఈ చిత్రం దాదాపు 3 గంటల 40 నిమిషాల సుదీర్ఘ రన్ టైమ్‌తో ప్రేక్షకులను అలరించబోతుంది. మొదటి భాగం 3 గంటల 34 నిమిషాలు తో పోలిస్తే ఇది 6 నిమిషాలు ఎక్కువ ఉన్నప్పటికీ, ప్రస్తుత కాలంలో అత్యంత సుదీర్ఘమైన నిడివి కలిగిన చిత్రాల జాబితాలో ఇది ఒకటిగా నిలుస్తోంది. ఈ చిత్ర కథాంశం విషయానికి వస్తే, మొదటి భాగంలో గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డకైట్‌ను అంతం చేసిన తర్వాత, హమ్జా అలీ మజారీ పాత్రలో రణవీర్ సింగ్ తన తదుపరి లక్ష్యమైన ఐఎస్ఐ వ్యూహకర్త 'బడే సాబ్' (మేజర్ ఇక్బాల్)ను ఎలా ఎదుర్కొన్నాడు అనే ఉత్కంఠభరితమైన అంశాలతో ఈ సీక్వెల్ సాగనుంది. రణవీర్ సింగ్‌తో పాటు ఈ చిత్రంలో సంజయ్ దత్, ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా మరియు అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, సారా అర్జున్ కథానాయికగా నటించింది. ఈ భారీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. అదే రోజున కన్నడ స్టార్ యాష్ నటిస్తున్న 'టాక్సిక్' కూడా విడుదలవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఈ రెండు భారీ చిత్రాల మధ్య గట్టి పోటీ నెలకొననుంది.





# మార్చి 6న మృత్యుంజయ విడుదల

టాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ జంటగా నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ' ట్రైలర్ తాజాగా విడుదలై ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్ర ట్రైలర్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్ వేదికగా విడుదల చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సుకుమార్ శిష్యుడు శ్రీ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు క్రైమ్ బ్యూరోలో ఉద్యోగం సంపాదించలేకపోయినా, తన టాలెంట్‌తో ఒక సంక్లిష్టమైన మిస్టరీని ఛేదించే ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. 'సామజవరగమన' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ కాంబినేషన్లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై మంచి క్రేజ్ నెలకొంది. కాళ భైరవ సంగీతం, లెజెండరీ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ పనితనం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే 'విష్ణు విన్యాసం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న శ్రీవిష్ణు, వారం రోజుల వ్యవధిలోనే మార్చి 6న 'మృత్యుంజయ'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ చిత్రం సస్పెన్స్ థ్రిల్లర్ ప్రియులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది

### స్పిరిట్ నుంచి వివేక్

# ఒబెరాయ్ లుక్ విడుదల

**పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఓబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది.**

ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో–అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలకపాత్ర పోషిస్తుండగా, సీనియర్ నటి కాంచన కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటివరకు చూడని విధంగా ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో పాటు పోలీస్ డ్రామా ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు టీజర్ సూచిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలతో పాటు చైనీస్, కొరియన్ సహా పలు విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 5న విడుదల కానుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# వంద శాతం లక్ష్యాల సాధనే ధ్యేయం

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**మార్చి 31లోగా పెండింగ్ పనులు, నిధుల వినియోగం పూర్తి కావాలి**

**వేసవి కార్యాచరణ, ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి**

**పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు**

**ప్రజావాణిలో 123 ఫిర్యాదుల స్వీకరణ**

**పెండింగ్‌లో ఉంచవద్దని అధికారులకు కలెక్టర్ ఆదేశం**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



ఈ ఆర్థిక సంవత్సరం ముగియనున్న దృష్ట్యా ఆయా శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించడం పై జిల్లా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో పెట్టుకోవద్దని అన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. హాస్టళ్ల తనిఖీపై నిర్దేశించిన ప్రొఫార్మాలో మండలాల ప్రత్యేక అధికారులు నివేదికను సమర్పించాలని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగియనున్నందున ఆయా పద్దుల కింద మంజూరైన నిధులు, చేపట్టిన పనులను నిర్దేశించిన సమయంలో గా పూర్తిచేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, బడ్జెట్ వృధా కాకుండా చూడాలని అన్నారు. వేసవి కార్యచరణ ప్రణాళిక కు సంబంధించి ప్రత్యేక అధికారులు వెంటనే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ, స్కాలర్షిప్ ల మంజూరు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇతర ఇంజనీరింగ్ శాఖలు, తదితర శాఖల ద్వారా చేపట్టిన పనులన్నిటిని ఎట్టి పరిస్థితులలో ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తి చేయాలన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.మార్చి 15 నుండి 20 మధ్యలో రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా మండలాల ప్రత్యేక అధికారులు భాగస్వాములు కావాలని, రాష్ట్ర జిల్లా స్థాయి నుండి ఎప్పటికప్పుడు రూపొందించే అన్ని రకాల కార్యాచరణ పనులలో భాగస్వాములై విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చే తోఫా పంపిణీ, మహిళా యోజన, కుట్టు మిషన్ల పంపిణీ, తదితర కార్యక్రమాలన్నింటిని మండలాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం 123 ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు 59 ఫిర్యాదులు, జిల్లా అధికారులకు 64 ఫిర్యాదులు వచ్చాయి.



## విద్యార్థులు వినూత్న ఆలోచనలతో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామావత్ రవి



అక్షరకలం దేవరకొండ

విద్యార్థులు కేవలం ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకే పరిమితం కాకుండా, వినూత్న ఆలోచనలతో స్వయం ఉపాధి పొందుతూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ప్రిన్సిపల్ డాక్టర్ రామావత్ రవి పిలుపునిచ్చారు. కళాశాలలోని వ్యవస్థాపక అభివృద్ధి సెల్, తెలంగాణ నైపుణ్య, జ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 'వ్యవస్థాపక దృక్పథం'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువు పూర్తయ్యాక ఇతరులపై ఆధారపడకుండా, అంబానీ వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తల స్ఫూర్తితో గొప్ప స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రాజెక్ట్ పనిలో భాగంగా విచ్చేసిన టీటీర్ డీసీ లెక్చరర్ శ్రీమతి దివ్య గారికి మరియు విద్యార్థినులకు ఈ సందర్భంగా సహకారం అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి. కోటయ్య, కోఆర్డినేటర్ లింగమయ్య మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## దేవరకొండలో ఘనంగా స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు



అక్షరకలం దేవరకొండ

దేవరకొండ పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా శ్రీపాద రావు అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన రాజకీయ ప్రస్థానం ఎంతోమందికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పున్న వెంకటేశ్వర్లు, మునిసిపల్ మేనేజర్ అర్చన, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, నాయకులు సైదులు, సత్యం పాల్గొన్నారు. అలాగే మునిసిపల్ సిబ్బంది కవిత, పద్మ, సక్కునాయక్, రాజేష్, శ్రీనాథ్, రమాకాంత్, రవికుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## మెడక్కిన సిగజడ ... సిగలో పూలజడ

నల్గొండ గొల్లగూడెం లో ఓ ఇంటి చెట్టు మెడపై వేపుగా విరబూసిన పూల చెట్టు

కారింగు శ్రీనివాస్ గౌడ్ (అక్షరకలం ఫోటోగ్రాఫర్ )

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం..మేయర్ బుర్రి చైతన్య

**నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేయర్‌కు ఘన సన్మానం**

**నల్లగొండను 'సూపర్ స్మార్ట్ సిటీ'గా తీర్చిదిద్దుతాం చైతన్య శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం





ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు చేరవేసేలా జర్నలిస్టులు బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మొట్టమొదటి మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, సోమవారం నల్లగొండ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆమె నివాసంలో కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్పొరేషన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఒక సూపర్ స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దుతామని మేయర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి ప్రస్థానంలో మీడియా మిత్రుల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. జర్నలిస్టులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతుగా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని మేయర్ హామీ ఇచ్చారు.?ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, టీయూడబ్ల్యూజే (143) అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. నల్లగొండ కార్పొరేషన్ అభివృద్ధికి జర్నలిస్టులుగా తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అదే సమయంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందేలా చూడాలని మేయర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో పాటు జర్నలిస్టులు వెంకట్ రెడ్డి, అల్లి మల్లికార్జున్ యాదవ్, దండంపల్లి రవికుమార్, ఉబ్బని సైదులు, నీలం వెంకటమధు, రెడ్డిపల్లి యాదగిరి, పిల్లలమర్రి శ్రీనివాస్, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు శ్రీనివాస్, చింత యాదగిరి, రవిశంకర్, వినోద్, రమేష్, పెద్దగోని మధు, పామనగుండ్ల నవీన్, భోగరి రామకృష్ణ, ఓడపల్లి మధు, రవి, కత్తుల హరి, కట్ట యాదయ్య, పెరుమాళ్ళ విజయ్ కుమార్, జానీ, నవీన్ గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

అక్షరకలం నల్గొండ

దివంగత శాసన సభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్,పలువురు అధికారులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, శ్రీదేవి, రమణారెడ్డి,కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్, జిల్లా అధికారులు దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు: కోస్గి ఎస్సై బాలరాజు

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చి,02)

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు . కోస్గి పట్టణంలో ముందస్తు నేరాల నియంత్రణలో



భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు విజయ్ కుమార్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ బాలరాజు తెలిపారు. సోమవారం రోజు కోస్గి బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో, బ్యాంకు ల వద్ద కోస్గి పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షరకలం సూర్యాపేట





సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ద పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 25 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారి 7, డి డబ్ల్యు ఓ 7, వైద్య ఆరోగ్య శాఖ అధికారి 6, మిగిలిన 38 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 83 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, ఇన్చార్జి సీఈఓ శిరీష, ఆర్డీవో వేణుమాధవ్ రావు, డిఏఓ శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, జిల్లా ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్, డిఇఓ అశోక్, సంక్షేమ అధికారులు నర్సింహారావు, కే. దయానంద రాణి, నరసింహ, అధికారులు, సిబ్బంది,తదితరులు హాజరైనారు.

# శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



అక్షరకలం సూర్యాపేట

దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు. స్పీకర్ గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, ఆర్డీఓ వేణు మాధవరావు, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి , జడ్పీ సీఈఓ శిరీష, డిఎంహెచ్వో వెంకటరమణ, డిఎమ్ఓ నాగేశ్వర శర్మ, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

తహసీల్దార్ కార్యాలయంలో రైతు ఆత్మహత్యాయత్నం!

పెట్రోల్‌తో రైతు నిరసన

అక్షరకలం దేవరకొండ

రెవెన్యూ అధికారుల మొండివైఖరి, నిర్లక్ష్యం ఒక నిరుపేద రైతు ప్రాణం మీదికి తెచ్చింది.



తన భూమిని అక్రమంగా వేరొకరికి రిజిస్ట్రేషన్ చేస్తున్నారంటూ మనస్తాపానికి గురైన ఓ రైతు, తహసీల్దార్ కార్యాలయం సాక్షిగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.ఘటన వివరాల్లోకి వెళ్తే..మండల పరిధిలోని కొత్త బావి గ్రామానికి చెందిన పిల్లి లింగయ్య అనే రైతుకు కొంత సాగు భూమి ఉంది. అయితే, రెవెన్యూ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఆ భూమిని వేరొకరి పేరు మీదకు మారుస్తున్నారని గత కొంతకాలంగా బాధితుడు ఆరోపిస్తున్నాడు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌ను ఆపాలని, తనకు న్యాయం చేయాలని కోరుతూ లింగయ్య గత కొన్ని రోజులుగా కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాడు. న్యాయం కోసం ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు కనికరించకపోవడంతో విసిగిపోయిన లింగయ్య, సోమవారం ఉదయం తీవ్ర నిర్ణయం తీసుకున్నారు. వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలోనే ఒంటిపై పోసుకుని నిప్పంటించుకునే ప్రయత్నం చేశారు. ఒక్కసారిగా జరిగిన ఈ సంఘటనతో అక్కడ ఉన్న ప్రజలు, సిబ్బంది షాక్‌కు గురయ్యారు.సమయస్ఫూర్తితో వ్యవహరించిన స్థానికులు వెంటనే లింగయ్యను అడ్డుకోవడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. బాధితుడు అధికారుల తీరుపై అక్కడే కుప్పకూలి కన్నీరు మున్నీరుగా విలపించారు. "నా భూమిని అన్యాయంగా వేరే వాళ్లకు కట్టబెడుతుంటే చూస్తూ ఎలా భరించాలి? చావే శరణ్యం అనుకున్నాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై స్థానిక రైతులు, గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అవినీతి, నిర్లక్ష్యం వల్లే రైతు ఇటువంటి కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వారు మండిపడుతున్నారు.

**డిమాండ్లు:**

అక్రమ రిజిస్ట్రేషన్లపై తక్షణమే విచారణ జరపాలి.బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.బాధితుడు లింగయ్యకు న్యాయబద్ధంగా రావాల్సిన భూమిని అతనికే దక్కేలా చూడాలి.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పాఠశాలలో దుండగుల వీరంగం - - ఫర్నిచర్, పుస్తకాలు దగ్ధం

అక్షరకలం దేవరకొండ

చింతపల్లి మండల పరిధిలోని హోమంతాలపల్లి ఎం.పి.యు.పి పాఠశాలలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి బీభత్సం సృష్టించారు. పాఠశాలలోని మూడు బెంచీలు, ఒక టేబుల్, విద్యార్థుల పుస్తకాలు, కంపాస్ బాక్సులు, భోజనం చేసే ప్లేట్లను ఒకచోట చేర్చి నిప్పు పెట్టారు. ఈ ఘటనలో విద్యా సామగ్రి మొత్తం కాలి బూడిదైంది. సంఘటనా స్థలంలో గంజాయి, తాగిన సీసాలు పగిలి ఉండటాన్ని గమనించిన ఉపాధ్యాయులు, ఇది మత్తు బాబుల పనేనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బడి దేవాలయం వంటిది.. మన ఊరు మన బడి అని గర్వంగా చెప్పుకునే మన పాఠశాలలో ఇలాంటి అసాంఘిక పనులు జరగడం గ్రామ ప్రతిష్టకు భంగం కలిగించడమే అని ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులందరూ స్పందించి నిందితులను గుర్తించి, తగిన బుద్ధి చెప్పాలని పాఠశాల సిబ్బంది కోరారు.

# విద్యార్థులు వినూత్న ఆలోచనలతో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామావత్ రవి



అక్షరకలం దేవరకొండ

విద్యార్థులు కేవలం ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకే పరిమితం కాకుండా, వినూత్న ఆలోచనలతో స్వయం ఉపాధి పొందుతూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ప్రిన్సిపల్ డాక్టర్ రామావత్ రవి పిలుపునిచ్చారు. కళాశాలలోని వ్యవస్థాపక అభివృద్ధి సెల్, తెలంగాణ నైపుణ్య, జ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 'వ్యవస్థాపక దృక్పథం'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువు పూర్తయ్యాక ఇతరులపై ఆధారపడకుండా, అంబానీ వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తల స్ఫూర్తితో గొప్ప స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రాజెక్ట్ పనిలో భాగంగా విచ్చేసిన టీటీర్ డీసీ లెక్చరర్ శ్రీమతి దివ్య గారికి మరియు విద్యార్థినులకు ఈ సందర్భంగా సహకారం అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి. కోటయ్య, కోఆర్డినేటర్ లింగమయ్య మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు సామాజిక శాపం: సిడిపిఓ చంద్రకళ

దేవరకొండ గర్ల్స్ హైస్కూల్‌లో 'బేటి బచావో - బేటి పడావో' కార్యక్రమం

డిజిటల్ వేధింపులపై ఫిర్యాదు చేయండి

సోషల్ మీడియాపై అప్రమత్తత అవసరం

బాల్య వివాహం - భవిష్యత్తుకు విఘాతం

అక్షరకలం దేవరకొండ:

బాలికల రక్షణ, విద్యే ధ్యేయంగా దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం 'బేటి బచావో - బేటి పడావో' కార్యక్రమాన్ని ఘనంగా





నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు బాల్య వివాహాల అనర్థాలు మరియు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన సిడిపిఓ శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య అర్థాంతరంగా ఆగిపోవడమే కాకుండా, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల వారి భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు."ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 హెల్ప్‌లైన్ నెంబర్‌కు సమాచారం అందించాలి. చదువు అనేది ప్రతి బాలిక ప్రాథమిక హక్కు. బాలిక చదివితేనే సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయి," అని ఆమె పేర్కొన్నారు.పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం అజ్గరి ఖతూన్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులపై ఎక్కువగా ఉందని, దానిని అవసరమైన మేరకే ఉపయోగించుకోవాలని సూచించారు. తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారం మరియు ఫోటోలను ఎవరికీ పంపకూడదని విద్యార్థినులకు వివరించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. సైబర్ బుల్లింగ్ లేదా డిజిటల్ వేధింపులకు గురైతే భయపడకుండా 1930 సైబర్ క్రైమ్ నెంబర్‌కు లేదా 181 మహిళా హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా 'బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు' అనే అంశంపై విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ డి. చిట్టెమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు మణెమ్మ, సుశీల,విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పట్టించుకోని తనయులు.....

## ఆదరించి ఆశ్రమంలో చేర్పించిన అనురాగ్ జయంతి....

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కన్న కొడుకులు నిర్లక్ష్యంతో తల్లిదండ్రుల బాగోగులు పట్టించు కోకపోవడంతో



జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి వృద్ధ దంపతులు మొరపెట్టుకున్నారు. మానవతా హృదయంతో చలించిపోయిన కలెక్టర్ ఆ వృద్ధ దంపతులను ఆదరించి , వయోవృద్ధుల ఆశ్రమం లో చేర్పించారు. వివరాల్లోకి వెళితే ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన ధర్మ సోమిరెడ్డి రమణమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తిని పంచుకొని, వారిని నిర్లక్ష్యం చేయడంతో గత సంవత్సరం డిసెంబర్ నెలలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. మరుసటి రోజే భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి గ్రామానికి విచారణకు వెళ్ళి, పూర్తి వివరాలు సేకరించారు. వృద్ధ దంపతుల కుమారులైన ధర్మ వెంకట నరసింహ రెడ్డి, ధర్మ గోవర్దన్ రెడ్డి లను పలుమార్లు ఆర్డీఓ కార్యాలయం లో





కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం భువనగిరి ఆర్డీవో, సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007 ప్రకారం సబ్ డివిజన్ ట్రిబ్యునల్, వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్, రాజస్వ మండలాధికారి భువనగిరి గారి ఉత్తర్వు 2647/2025, తేదీ 27-01-2026 నాడు జడ్జిమెంట్ ఆర్డర్ పంపించారు. అయినా ఆ కుమారులు మారలేదు, ఆర్డీఓ ఆర్డర్ ను బేఖాతరు చేసారు. దిక్కుతోచని ఆ వృద్ధ దంపతులు అప్పిలేట్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ ను సోమవారం ప్రజావాణి లో కలిసి మొరపెట్టుకున్నారు. మాకు ఎవరూ లేరు. మాకు మీరే దిక్కు, మమ్మల్ని అనాధాశ్రమం లో చేర్పించండి అంటూ ప్రాధేయపడ్డాడు. దీంతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆ వృద్ధ దంపతులకు అండగా నిలిచారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు లోని వయోవృద్ధుల ఆశ్రమంలో చేర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో తల్లిదండ్రుల బాగోగులు చూడకుండా నిర్లక్ష్యం చేసే కొడుకులకు ఈ సంఘటన కనువిప్పు కలుగాలని ఆశిద్దాం.....

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 62 అర్జీలను



స్వీకరించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవిన్యూ శాఖ -37, గ్రామీణాభివృద్ధి శాఖ-7, మున్సిపాలిటీ -5, హౌసింగ్ -4, ఎం .పి.డి.ఓ -2, పంచాయతీ -2, జిల్లా పరిషత్ , ఎలక్ట్రిసిటీ, అటవీ శాఖ , విద్యా శాఖ, ఆర్.టి.సి , శాఖలకు ఒక్కొకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. స్టేట్ ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని, సంబంధిత అధికారులు ఈ -ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైల్లను ప్రాసెస్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం:



**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం పరిధినిలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలో ఉన్న ఉరుమడ్ల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వనిపాకల లలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత ఆశయాలను అలవర్చుకోవాలని, స్వయం పరిపాలన దినోత్సవంలో ఏ పదవులు అయితే చేపట్టారో భవిష్యత్తులో అదే పదవులు చేపట్టి కలలను సాకారం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుమడ్ల ప్రాథమిక పాఠశాల చైర్మన్ పట్ల మౌనిక జనార్ధన్, ప్రధానోపాధ్యాయులు ఆర్ వెంకన్న, ఏపూర్ జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం పాలెం పరమేష్ , జడ్.పి.హెచ్.ఎస్ ఉరుమడ్ల ప్రధానోపాధ్యాయులు బోధనం మోహన్ రెడ్డి, వనిపాకల జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం శ్రీను ఆచారి , దంతూరి సైదులు గౌడ్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## ఇద్దరు ఇంటర్ విద్యార్థుల బలి

### ఎస్ పి ఆర్ స్కూల్‌ను తక్షణమే సీజ్ చేయాలి

### మృతుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

### ఎస్ఎఫ్ఐ డిమాండ్

**అక్షర కలం**

నల్లగొండ పట్టణంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడంపై భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎస్ పి ఆర్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని, ఆ పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్ పి అర్ స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ



నిబంధనలను, జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ విద్యా సంస్థలను నడుపుతోందని విమర్శించారు. కేవలం వ్యాపార దృక్పథంతో విద్యా ప్రమాణాలను తుంగలో తొక్కి, విద్యార్థుల మానసిక స్థితిని దెబ్బతీయడమే కాకుండా, నేడు అమాయక విద్యార్థుల ప్రాణాలు తీసే వరకు రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ? ప్రమాదానికి కారణమైన ఎస్ పి అర్ స్కూల్‌ను తక్షణమే సీజ్ చేయాలి. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. స్కూల్ యాజమాన్యం బాధిత కుటుంబాలకు తగిన పారితోషికం చెల్లించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలి. జిల్లాలో వరుసగా జరుగుతున్న స్కూల్ బస్సు ప్రమాదాలపై యంత్రాంగం నిఘా పెట్టాలని డిమాండ్ చేసారు. జిల్లా కలెక్టర్ ఈ ఘటనపై తక్షణమే స్పందించాలి. స్కూల్ బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోతుంటే అధికారులు మౌనంగా ఉండటం దారుణం. వెంటనే ఎస్ పి అర్ స్కూల్‌పై చర్యలు తీసుకోకపోతే ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## వెహికల్ చెకింగ్ పేరుతో వాహనదారుడు పై దాడి చేసిన ఖాకీలు

**ఆత్మకూరు (ఎం) అక్షర కలం**

మహబూబాద్ జిల్లా విఎస్ లక్ష్మపురం కి చెందిన ధర్మారం శ్రీశైలం గత 26వ తేదీ రాత్రి సుమారు 11.30 నుండి 12 గంటల మధ్యలో తన కారులో హైదరాబాద్ వెళుతుండగా యాదాద్రి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పరిధిలో వాహనాన్ని తనిఖీ అని ఆపిన ఆత్మకూరు (ఎం) స్టేషన్ కి చెందిన



కానిస్టేబుళ్ళు సుధాకర్, లింగ్య నాయక్ సైదా వాహనదారునికి డ్రంక్ డ్రైవర్ టెస్ట్ చేయగా అంతనికి బ్రీత్ ఎనలైజర్ 0 చూపించిందని తెలిపిన బాధితుడు. పక్కనే ఉన్న మరో కానిస్టేబుల్ వాహనం పై ఉన్న నంబర్ ఈ చలాన్ చెక్ చేసి సుమారు 2600 రూ పెండింగ్ ఉన్నదని కట్టమని ఒత్తిడి చేయడంతో ఉదయం కడతాను నేను మా ఉరికి చావుకు వెళ్ళి మా అమ్మ తో కలిసి వస్తునని తెలిపినా అవేవి వినకుండా ఒత్తిడి చేసి బూతులు తిడుతూ కొట్టుకుంటూ నా వృషణాలపై తన్నారని అది చూసిన మా అమ్మ కిందికి వచ్చి



విడిచివేయాలని ప్రాధేయ పడిన విడిచి పెట్టలేదని దీనితో మా అమ్మ స్పృహ తప్పి పడిపోయిందని బాధితుడు తెలిపాడు. నా పై దాడి చేసిన సుధాకర్ లింగ్యా నాయక్ సైదా సదరు కానిస్టేబుల్ ల పై అధికారులు చర్యలు తీసుకొని నాకు తగు న్యాయం చేయాలని సీఐ హనుమంత్ కి పిర్యాదు చేశారు.సీఐ హనుమంత్ మాట్లాడుతూ కానిస్టేబుళ్ళు సుధాకర్ లింగ్యా నాయక్ సైదా మరో కానిస్టేబుల్ పై చర్యలు తీసుకొని తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని బాధితుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్, దళిత బహుజన నాయకులు, యువజన నాయకులు, పాల్గొన్నారు.

## దేవరకొండ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు: మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**అక్షరకలం దేవరకొండ**

నియోజకవర్గ ప్రజలందరికీ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగుల కేరింతలతో సాగే హోళీ పండుగ, మానవ జీవితమే ఒక వేడుక అనే సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న హేమలత కు ఆర్థిక సాయం




**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండలం, చిన్నరావుల పల్లి గ్రామానికి చెందిన మొగిలిపాక హేమలత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. హేమలత హెర్నియ, లీవర్, థైరాయిడ్ మరియు గర్భ సంచి వ్యాధులతో బాధపడుతుంది. హేమలత భర్త సత్తయ్య హిందుస్థాన్ కంపెనీలో కాంట్రాక్ట్ లేబర్ గా పనిచేయు చున్నాడు. పేదకుటుంబం కారణంగా వ్యాధుల నివారణకు సంబంధించిన టెస్టులు చేయించుకోటానికి కూడా డబ్బులు లేని పరిస్థితి లో హేమలత కుటుంబం ఉంది. సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఎన్. రామయ్య, యల్లంరాజు సుందర రావు,మోపర్తి శ్రీకాంత్,తలబోయిన కృష్ణ, నాగెల్లి రామయ్య, అవ్వారి సత్యం, మద్దూరి జంగయ్య దేవదాసు, మాజీ సర్పంచ్ మల్లయ్య పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం లో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకల్లో కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలసి పాల్గొని శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసశీ నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి,జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఏ. ఓ అంజిరెడ్డి, కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిసి బావ జలాన్ని స్థాయిలో తీసుకెళ్లాలి

**అక్షర కలం సిద్దిపేట మార్చి 02:**



మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు "గ్రామ గ్రామాన బీసీ భావజాలాన్ని , మన ఆలోచన సాధన సమితిని విస్తృత పరచడానికి మండల కమిటీలు వేయాలని నిర్ణయించడం జరిగింది. మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు,అధికార ప్రతినిధి మంగిలి పల్లి శంకర్,శ్రీకాంత్, నర్సింగ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె ప్రభు కమిటీ వేయడం జరిగింది. అందులో భాగంగా నేడు సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని చిన్నకోడూరు మండలం యొక్క అడ్-హాక్ కమిటీ ని వేయడం జరిగింది. ఈ క్రింది వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.కన్వీనర్: బత్తిని గణేష్ గౌడ్ కో-కన్వీనర్: తాడూరు మత్తేష్ రజకలి సభ్యులు: చెరుకు నారాయణ ముదిరాజ్, మిట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ వడ్డెర, సాయిరాం నాయీ, గౌటె లక్ష్మణ్ గంగపుత్ర ను ఎన్నుకోవడం జరిగింది.

## మండుటెండల్లో కాళేశ్వరం జలాలు

**అక్షర కలం సిద్దిపేట మార్చి 02:**



ఇటీవల ఇరిగేషన్ మంత్రికి లేక రాసిన తో స్పందించిన అధికారులు అని అన్నారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా నీళ్లు విడుదల చేసిన సందర్భంగా నంగునూర్ మండలంలోని ముగ్ధంపూర్ కాలువ దగ్గర తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు చిత్రపటాలకు నంగునూర్ మండలం విద్యార్థి విభాగం నాయకులు చింటు గౌడ్, ఇమ్రాన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు వంశీ, చరణ్, చింటు గౌడ్, చిన్న, సోహెల్ , అరవింద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 2 : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో



ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 165 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని గురుకులాలు మరియు హాస్టల్లో భోజనం, వసతి ఇతరత విషయాలను పర్యవేక్షణ చేయడానికి ఒక జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో ఘనంగా తలారి మధు సురేందర్ నాయుడు జన్మదిన వేడుకలు

ఉప్పల్, మార్చి 2(అక్షర కలం): నాచారంలోని విశ్వనాథ్ అపార్ట్మెంట్స్‌లో తలారి మధు సురేందర్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వీర సావర్కార్ నగర్ కాలనీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



పెంటారెడ్డి కాలనీ పి.ఆర్.సి యూత్ సభ్యులు ముత్యమాచారి, రామకృష్ణ రాజు, నవీన్, సంపత్, లింగయ్య, అజయ్, జీవన్, అరుణ్ గజమాలతో సత్కరించారు. రామంతపూర్ మణికంఠ సేవా ట్రస్ట్ చైర్మన్ బాలరాజు, వైస్ చైర్మన్లు ముత్యమాచారి, ప్రకాష్, విజయ్, శరణమయ్య హాజరయ్యారు. అలాగే చిరంజీవి అభిమానులు, జనసేన పార్టీ సభ్యులు, కో-ఆప్టెడ్ కార్పొరేటర్ సర్వేష్, శ్రీనివాస్, సంగమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు సురేందర్ నాయుడు మాట్లాడుతూ, "నా జన్మదినాన్ని ఇంత ఘనంగా జరిపి నాపై చూపిన ప్రేమాభిమానాలకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. నేను ఎప్పటికీ మీ అందరి ఆశీస్సులు, సహకారంతోనే ముందుకు సాగుతాను. సమాజంలో అవసరమైన వారికి తోడ్పాటునందించడం నా బాధ్యతగా అభివృద్ధికి కృషి చేస్తాను" అని అన్నారు.

# ఇంటర్మీడియట్ పరిక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ అంకిత్.

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం :**



జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (ఖ+దీఎ) పరీక్షా కేంద్రం, తెలంగాణ సామాజిక సంక్షేమ నివాస పాఠశాల (౨+ూఔ=ూ) బాలుర విభాగంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించారు.పరీక్షలు నిబంధనల మేరకు, ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థుల హాజరు నమోదు విధానం, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ, ప్రశ్నపత్రాల రవాణా మరియు భద్రపరచడం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాయేందుకు తగిన డెస్కులు, సరైన లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించబడుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు.సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ గణితశాస్త్రం పేపర్--ఃూ, వృక్షశాస్త్రం పేపర్--× మరియు రాజకీయ శాస్త్రం పేపర్--× పరీక్షలకు జనరల్ విభాగంలో 8,429 మంది, వృత్తిపర (వొకేషనల్) విభాగంలో 1,860 మంది కలిపి మొత్తం 10,289 మంది అభ్యర్థులకు హాజరు కేటాయించగా, అందులో 9,786 మంది హాజరై, 503 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని స్పష్టం చేశారు.పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే క్రమశిక్షణ, అప్రమత్తత మరియు పారదర్శకతతో నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదుపరి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ తనిఖీ లో సంభధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 02:**

మహిళలలో గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ఇతర అధికారులతో కలిసి గర్భాశయ క్యాన్సర్ నిర్మూలన సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం గర్భాశయ క్యాన్సర్ అంతం చేసేందుకు ప్రభుత్వం నడుము బిగించిందని, ఇందులో భాగంగా జిల్లాలో 14 సంవత్సరాలు నిండిన 15 సంవత్సరంలో లోపు ఉన్న బాలికలకు సుమారు 8 వేల 184 మంది బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఒక డోసు ఎడమ చేతికి ఇచ్చిన తర్వాత చూపుడు వేలికి గుర్తింపు కోసం ఇంకు పెడతారని, వివరాలను యూవిన్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం 3 నెలల పాటు కొనసాగుతుందని, తర్వాత ఈ కార్యక్రమాన్ని జాతీయ టీకాల కార్యక్రమంలో కలపడం జరుగుతుందని తెలిపారు. వ్యాక్సిన్ వేయించుకునే పిల్లలు, ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించి, ఈ వ్యాక్సిన్ ఉపయోగం వివరాలను తెలియజేసిన తర్వాత వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, వ్యాక్సిన్ తీసుకునే పిల్లలు ఖచ్చితంగా టిఫిన్, భోజనం చేసి రావాలని తెలిపారు. టీకా తీసుకున్నాక అరగంట పాటు వ్యాక్సిన్ కేంద్రంలోనే ఉండాలని, వ్యాక్సిన్ తీసుకోవడం పూర్తిగా స్వచ్ఛందమని, అనారోగ్యంతో ఉన్నా, అలర్జీలు ఉన్నా వ్యాక్సిన్ వేయరని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పిపి యూనిట్లలో, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, వైద్యాధికారుల ఆధ్వర్యంలో టీకా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇంటర్ విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల అనుసంధానంతో, స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఏ ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, పద్మ, డిపి హెచ్ ఎన్ పాల్గొన్నారు.

# ప్రజావాణిలో గండీడ్ గర్జన

**రెండు మండలాల్లో అక్రమ ఇసుక, మట్టి రవాణాపై ఆగ్రహావేశం**

**సర్పంచుల వేధింపులు ఆపాలని కలెక్టర్‌ను కలిసిన ఉమ్మడి గండీడ్ పార్టీ నాయకులు**

**మహబూబ్‌నగర్, మార్చి 2. అక్షర కలం :**




జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా రోజురోజుకూ పెరుగుతున్నా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఉమ్మడి గండీడ్ పార్టీ నాయకులు మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహబూబ్ నగర్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వెంటనే ప్రత్యేక దళాలతో దాడులు నిర్వహించి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు.

వాగుల నుంచి రాత్రింబగళ్లు తరలింపు

పార్టీ నాయకుల వివరాల ప్రకారం మహమ్మదాబాద్ మండలంలోని అన్నారెడ్డిపల్లి తండా, ధర్మాపూర్ గ్రామాల పరిసర వాగుల నుంచి భారీ యంత్రాలతో ఇసుకను తవ్వి టిప్పర్లు, భారత్ బెంజ్ లారీలు, ట్రాక్టర్ల ద్వారా నిరంతరం తరలిస్తున్నారని ఆరోపించారు. ఇదే పరిస్థితి గండీడ్ మండలంలోని పగిడ్యాల్, రంగారెడ్డిపల్లి వాగుల వద్దనూ కొనసాగుతోందన్నారు. రాత్రి--పగలు తేడా లేకుండా వందల టన్నుల ఇసుకను పక్క ప్రాంతాలైన కోస్గి, కొడంగల్, వికారాబాద్ ప్రాంతాలకు తరలిస్తున్నారని తెలిపారు. ఇసుకతో పాటు మట్టిని కూడా అక్రమంగా తీసుకెళుతున్నారని, దీనివల్ల వాగుల తీరాలు దెబ్బతిని భూగర్భ జలాలపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు పలుమార్లు అడ్డుకునేందుకు ప్రయత్నించినా అక్రమ రవాణాదారులు బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు.

**ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం**

రెవెన్యూ, పోలీసు, గనుల శాఖ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా సరైన చర్యలు తీసుకోవడం లేదని పార్టీ నాయకులు వాపోయారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమ రవాణా మాఫియాలు రెచ్చిపోతున్నాయని విమర్శించారు. సంబంధిత అధికారులపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

**సర్పంచులపై వేధింపుల ఆరోపణ**

ఇదిలా ఉండగా గతంలో భారత రాష్ట్ర సమితి తరఫున గెలిచిన సర్పంచులను లక్ష్యంగా చేసుకుని మండల అధికారులు వేధిస్తున్నారని ఆరోపించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 02:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్, బెల్లంపల్లి పట్టణంలోని కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమ పేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి, చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్ నిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు సువర్ణావకాశం

**మోడల్ స్పోర్ట్స్ / వాటర్ స్పోర్ట్స్ అకాడమీలలో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం**

మహబూబ్ నగర్. మార్చ్ 2 అక్షర కలం : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలు మరియు వాటర్ స్పోర్ట్స్ అకాడమీలలో 2026--27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కోసం మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన గిరిజన బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఈ క్రీడా పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక శిక్షణ అందించబడుతుంది. గ్రామీణ ప్రాంతాల గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయికి తీసుకెళ్లడం లక్ష్యంగా ఈ కార్యక్రమం అమలవుతోంది.

**అర్హతలు, వయస్సు పరిమితి**

అభ్యర్థులు 2026 ఆగస్టు 31 నాటికి 9 నుండి 11 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. ప్రస్తుతం (2025--26 విద్యా సంవత్సరంలో) 4వ తరగతి చదువుతున్న గిరిజన బాలబాలికలు మాత్రమే అర్హులు.

**ఎంపిక విధానం**

విద్యార్థుల శారీరక సామర్థ్యాన్ని పరీక్షించే పలు క్రీడా పరీక్షలు నిర్వహించబడతాయి. అందులో ఎత్తు, బరువు కొలతలు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, సార్జెంట్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, షటిల్ రన్, 30 మీటర్ల పరుగుపందెం (ఫ్లయింగ్ స్టార్ట్), ఫ్లెక్సిబిలిటీ పరీక్ష, 800 మీటర్ల పరుగుపందెం వంటి విభాగాలు ఉంటాయి. ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయిలో ఎంపికైన 10 మంది బాలురు, 10 మంది బాలికలను రాష్ట్ర స్థాయి ఎంపికలకు పంపించనున్నారు.

**జిల్లా స్థాయి ఎంపికలు**

మార్చి 13న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో (బస్ స్టాండ్ సమీపంలో) ఎంపిక పరీక్షలు నిర్వహించబడతాయి.

**దరఖాస్తు ప్రక్రియ**

ఆసక్తి కలిగిన విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతం వారికి వార్షిక ఆదాయం రూ. 1,50,000 లోపు, పట్టణ ప్రాంతం వారికి రూ. 2,00,000 లోపు), రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బోనాఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు ప్రతులతో కలిసి మార్చి 12లోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, గది నెం. 123, ఐడీఓసీ భవనం, పాలకొండ గ్రామం, మహబూబ్ నగర్ వద్ద దరఖాస్తులు సమర్పించాలి.
గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోరారు.

# రసాయన శాస్త్రంలో శ్రీనివాస్ నక్కాకు పీహెచ్.డీ

**-- నైట్రోసమైన్ మలినాల గుర్తింపుపై కీలక పరిశోధనలు**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**



హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి శ్రీనివాస్ నక్కా డాక్టరేట్ పట్టాకు అర్హత సాధించారు. ఔషధ తయారీలో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ఆయన చేసిన పరిశోధనకు ప్రాధాన్యత లభించింది.నాణ్యత ఆధారిత రూపకల్పన, పర్యావరణ హిత రసాయన సూత్రాల ఆధారంగా ఔషధాల్లో నైట్రోసమైన్ మలినాల గుర్తింపు అంశంపై ఆయన సిద్ధాంత వ్యాసం సమర్పించారు. మార్గదర్శకుడు డాక్టర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు వివరాల ప్రకారం, ఆధునిక ఔషధాల్లో కనిపించే మలినాలను ఖచ్చితంగా గుర్తించేందుకు సున్నితమైన విశ్లేషణ పద్ధతులను అభివృద్ధి చేశారు.వివిధ యాంటీబయాటిక్, నొప్పి నివారణ,ఇతర కీలక ఔషధాల్లో మలినాలను గుర్తించేందుకు రూపొందించిన ఈ విధానాలు ఔషధ భద్రతకు తోడ్పడతాయని తెలిపారు. ఈ విజయంపై గీతం యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం -- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**



గ్రామాల సర్వతో ముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతా యుతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు (నాలుగు మండలాలకు చెందిన 4వ బ్యాచ్) నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడుతూ,శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో గ్రహించి, శిక్షణలో నేర్చుకున్న అన్ని విషయాలు గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

# సీఎం కప్--2025లో మెరిసిన సంగారెడ్డి ఈతగాళ్లు

**రెహమాన్ -- ఉజైర్‌కు రజత, కాంస్య పతకాలు**

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాల ప్రదానం**



**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో సంగారెడ్డి జిల్లా విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ విశిష్ట విజయాలు సాధించారు. ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెండవ ఎడిషన్ సీఎం కప్--2025 స్విమ్మింగ్ పోటీలలో మహమ్మద్ అబ్దుర్ రెహమాన్, ఉజైర్ పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు. సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్లోకా శ్రీవాణి హై స్కూల్‌కు చెందిన విద్యార్థి ముహమ్మద్ అబ్దుల్ రెహమాన్ సిద్ధిఖ్ గ్రూప్--2 విభాగంలో 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ పోటీలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే కరుణ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి ఉజైర్ గ్రూప్--3 విభాగంలో బ్రెస్ట్ స్ట్రోక్ పోటీలో రజత పతకం, ఫ్లై ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించి ద్విగుణ విజయాన్ని నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య విజేతలను అభినందిస్తూ వారి చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. అదనపు కలెక్టర్ మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడం సీఎం కప్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి క్రీడాకారులను అభినందిస్తూ, క్రమబద్ధమైన సాధనతో ముందుముందు జాతీయ స్థాయిలోనూ రాణించాలని సూచించారు. కఠినమైన పోటీ వాతావరణంలో శ్రద్ధ, పట్టుదలతో పోటీపడి ఈ విజయాలను అందుకోవడం అభినందనీయమని అన్నారు. జిల్లా స్విమ్మింగ్ ఇంచార్జ్ శేషు కుమార్ కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఇతర జాతీయ స్థాయిలోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు.

# అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న మారణకాండను ఆపాలి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి వర్ధిల్లాలని యుద్ధాలను ఆపాలని యుదోన్మధ దిష్టిబొమ్మను స్థానిక సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద దిష్టిబొమ్మను దహ్నం చేయడం జరిగింది ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా చేపట్టిన దాడులను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం ఏ. రెహమాన్ మాట్లాడుతు మధ్యప్రాచ్య ప్రాంతంలో శాంతి భద్రతలను భంగం కలిగించే విధంగా సామ్రాజ్యవాద శక్తులు వ్యవహరించడం ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పుగా మారుతోంది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘిస్తూ ఇజ్రాయిల్, అమెరికా దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం. ఈ దాడుల వల్ల అమాయక ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. సమస్యలను సైనిక దాడుల ద్వారా కాకుండా దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అమెరికా కేవలం దేశాలలో ఉన్న ఖనిజ సంపద ను దోచుకోవడం కోసమే ప్రయత్నం చేస్తుంది 2003 వ సంవత్సరంలో కూడా ఇలాగే ఇరాక్ పై యుద్ధం ఆ దేశ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ను ఉరితీసి అధ్యక్ష సంపదను దోచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్న అమెరికా, ఇజ్రాయిల్ చర్యలను ఐక్యరాజ్యసమితి తక్షణమే ఖండించి జోక్యం చేసుకోవాలి. భారత ప్రభుత్వం కూడా స్పష్టమైన వైఖరి తీసుకుని ప్రపంచ శాంతి పరిరక్షణకు కృషి చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. శాంతి, సౌహార్దం, ప్రజల జీవన హక్కుల కోసం పోరాడే శక్తులన్నీ ఈ దాడులకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలవాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి.వెంకట్రాజ్యం బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం ఎల్ వేణుగోపాల్, సిపిఐ సంగారెడ్డి జిల్లా నాయకులు సయెద్ సమద్, శివశంకర్, సంతోష్ కుమార్ గుప్తా, శివ, యదుల్, లక్ష్మి, అనసూజా, తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణఉద్యమకారులనుప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి... మామిడి.పుల్లారావు,



అక్షర కలం/భద్రాచలం

స్థానిక భద్రాచలం తాసిల్దార్ కి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకతెలంగాణరాష్ట్రంకోసంఉద్యమించి అనేక రకాలుగా ఇబ్బందులు పడినష్టపోయినతెలంగాణఉద్యమకారులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డితెలంగాణఉద్యమకారులకు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణం,పెన్షన్ వంటిహామీలనునెరవేర్చాలనిభద్రాచలం తాసిల్దార్ కివినతిపత్రంఅందజేయడంజరి గిందిఅనంతరంతెలంగాణఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి పుల్లారావుమాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనేక మంది ఉద్యమకారులు పోరాటాలు చేసి తమ విలువైన సమయాన్ని స్వరాష్ట్రం కోసం దారబోశారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇంటి నిర్మాణం పెన్షన్ఇస్తానని హామీఇవ్వడంజరిగిందనితెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినహామీఉద్యమకారులజీవితల్లో వెలుగునిస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు. ఉద్యోగస్తులుగా భద్రాచలం తాసిల్దారు గారు కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమంచిన ఉద్యమకారులుగా ఉద్యమకారుల బాధలు ఇబ్బందులు తమకు తెలుసని తహసిల్దార్ గారు ప్రభుత్వ ఇచ్చిన హామీని అమలే ఎందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకులు అలవాల.రాజా మాదిగ దాసరి.శేఖర్,చాట్ల.రవికుమార్,దాసరి.సాంబ,కృష్ణ,కొమ్మగిరి.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## ఇల్లందు పట్టణంలోని16వ వార్డులో ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ విస్తృత పర్యటన.



అక్షర కలం / ఇల్లందు.

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనే లక్ష్యంతో, అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రేరణతో, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య స్ఫూర్తిదాయక నాయకత్వంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ విస్తృత పర్యటన నిర్వహించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ స్పష్టం చేశారు. 16వ వార్డ్ కౌన్సిలర్ ఉల్లంగి విజయలక్ష్మి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో, నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు ను చైర్‌పర్సన్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం వార్డులోని డ్రైనేజ్ వ్యవస్థ, వీధి లైట్లు, రహదారుల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి, సమస్యలను గుర్తించారు. ప్రజలతో నేరుగా ముచ్చటించారు. స్థానిక ప్రజలతో చైర్‌పర్సన్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం లోపాలు, డ్రైనేజ్ సమస్యలు, వీధి లైట్లు పనిచేయకపోవడం, తాగునీటి కొరత, రోడ్ల మరమ్మతుల అవసరం వంటి అంశాలపై అధికారులతో చర్చించి తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య మార్గదర్శకత్వంలో ఇల్లందు పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. మార్కెట్ కబేలా అపరిశుభ్రంపై చైర్ పర్సన్ అసహనం వ్యక్తం చేస్తూ రెండు రోజుల్లో పరిశుభ్రంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణంలోని 24 వార్డులలో మొదటగా 16వ వార్డులోని లలితకళామందిర్ దియటర్ రహదారిలో 35 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును చైర్మన్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.వి. భద్రం , పెండెల హరికృష్ణ , లూయిస్ సుఖాంత మిత్ర, నామవరపు సంతోష్, మంచాల ఉదయ్, ప్రసన్న, ఏర్పుల సంతోష్, చంటి , ఊట్ల దినాకర్, రాజేష్, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ, కమల్ , మున్సిపల్ సిబ్బంది, కార్మికులు మహేష్, నాగేందర్, సంధ్య తదితరులు హాజరయ్యారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు.



విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారువి. చంద్రశేఖర రావు (ఎస్సై )యం. రామ్ లింగారెడ్డి (ఎస్సై )జీ. డానియల్ ప్రభుదాస్ (ఎస్సై ) ఈ కార్యక్రమంలో ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారికి రూ.50 లక్షలతో మరమ్మతులు..

## పనులు ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



అక్షర/కలం, పినపాక

మణుగూరు మండలం రామానుజవరం గ్రామ సమీపంలో,మణుగూరు నుండి బీటీపీఎస్ మీదుగా బయ్యారం క్రాస్ రోడ్ వరకు ప్రధాన రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారడం తో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి రూ.50 లక్షలరూపాయలతో కనీస మరమ్మతులు చేయించడం కోసం విడుదల చేయించారు.ఈసందర్భంగా చేపట్టిన మరమ్మతు పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించారు.గత కొద్ది నెలలుగా ఈ రహదారిపై భారీ గుంతలు ఏర్పడి వాహన దారులు,ద్విచక్ర వాహన దారులు,స్కూల్ బస్సులు, విద్యార్థులు మరియు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక కృషితో నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు.పనులు నాణ్యతతో,వేగంగా పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ కోర్స ఆనంద్,తమ్మిశెట్టి సాంబ.తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.రహదారి మరమ్మతు పూర్తయితే మణుగూరు ప్రాంత ప్రజలకు,బీటీపీఎస్ ఉద్యోగులకు,విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కలగనుందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు..

## ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ, చేసిన ఎమ్మెల్యే పాయం.




అక్షర/కలం పినపాక.

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సోమవారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకస్మికంగా సందర్శించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించారు. మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్క రోగిని స్వయంగా దగ్గర కు వెళ్లి పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను,ఇటీవల ప్రసవించిన తల్లులను కలిసి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం తాజాగా జన్మించిన శిశువును ఆశీర్వదించారు.అలాగే అనంతరం ఓ పి విభాగం, ల్యాబ్‌ను పరిశీలించి అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రిలో బీపీ పరికరంతో స్వయంగా బీపీ పరీక్ష చేయించుకుని సిబ్బందితో మాట్లాడారు. పేషంట్ల సౌకర్యార్థం అదనంగా లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, కోర్స ఆనంద్ ,సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ,లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్ ,గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత,గుట్ట మల్లారం ఉప సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ,ముక్తభారత్ అభియాన్ సద్వియోగం చేసుకోవాలి.వైద్యాధికారి డా పి. రవితేజ.

అక్షర/కలం పినపాక.



మానవ సమాజంలో సంబంధంలేని రోగాల భారిన పడుతున్న సందర్భంగా ప్రజలు రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరకగూడెం మండల వైద్య అధికారి డాక్టర్ పి రవితేజ పిలుపునిచ్చారు. సోమవారం సమత్ మోతె పంచాయితి గొల్లగూడెం పాఠశాల లో టీబీ,ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ పి. రవితేజ మాట్లాడు తూ,రోగాల పట్ల ఎవరు కూడా అశ్రద్ధ చేయొద్దని, ప్రస్తుతం దేశంలో అంతుపట్టని రోగాలు వస్తున్నాయని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ముఖ్యంగా టీబీ రోగులు నిర్లక్ష్యంగా వ్యవహ రించొద్దని మంచి వైద్యం చేయించుకోని,ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లబోయిన ముత్తమ్మ,హెల్త్ సూపర్వైజర్ పోలెపోయిన కృష్ణయ్య,టెక్నికల్ అసిస్టెంట్ సాయి కృష్ణ,టీబీ సూపర్వైజర్లు ప్రేమ్ కుమార్,సాయి కుమార్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



రంగుల పండుగ హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని నామ కోరుకున్నారు.

## కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాల్గొన్నారు. నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.వేడుకల్లో కార్డినల్ పూల అంతోని, ఖమ్మం మతపీఠాధిపతి సగిలి ప్రకాష్ లను ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రైస్తవ మతానికి ప్రపంచవ్యాప్తంగా విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి చిన్న స్వతంత్ర దేశమైన వాటికన్ సిటీ క్రైస్తవ మతానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందన్నారు. ప్రపంచ కాథలిక్ విశ్వాసులను ఏకతాటిపైకి తెచ్చే కేంద్రంగా వాటికన్ నిలుస్తోందని, శాంతి, ప్రేమ, సేవా భావాలే క్రైస్తవ మత ప్రధాన సందేశమని వివరించారు.కరుణగిరి పుణ్యక్షేత్రం కూడా ఆ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతిబింబంగా జిల్లాలో విశ్వాసులను ఆకర్షిస్తోందని ఎంపీ అన్నారు. మన తెలుగు వ్యక్తి పూల అంతోనీకి కార్డినల్ గా అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. ఆయనను సత్కరించారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో..: ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మార్కెట్ చైర్మన్ హరినాధ బాబు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, కౌన్సిలర్లు ఏనుగు స్వర్ణ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో హోలీ సంబురాలు

-రంగులు పూసుకుంటూ హోలీ వేడుకలలో విద్యార్థుల ఎంజాయ్.

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :



స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో జరిగాయి. పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఒకరికొకరు సాంప్రదాయ రంగులు పూసుకొని రంగుల పండుగ లో ఎంజాయ్ చేశారు. తరతరాలుగా వస్తున్న హోలీ రంగుల వేడుకలలో చిన్నారులు పాఠశాలలో ఈ సంవత్సరం కూడా సంప్రదాయాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి మన భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలలో రంగుల కేలి హోలీ పర్వదినానికి ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు. అలనాడు బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల సంబరాలు నిర్వహించిన సాంప్రదాయాన్ని ప్రతి ఏటా సాంప్రదాయంగా జరుపుకుంటున్నారు అని తెలిపారు. ఈ హోలీ సంబరాల లో రసాయనిక రంగులను వాడడం ఆరోగ్యానికి హానికరమని, అందుకే సాంప్రదాయ మరియు సహజ రంగులను హోలీ వేడుకలలో ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

మహబూబ్ నగర్. మార్చ్ 2. అక్షర కలం :



ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి, సమస్యలను సావధానంగా విన్నారు.
ఈ కార్యక్రమంలో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో తక్షణమే చర్చించి పరిష్కార మార్గాలను సూచించారు. మండల తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో ఆన్‌లైన్ ద్వారా మాట్లాడి ఆయా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే మండల ప్రజావాణి కార్యక్రమాలకు తహశీల్దార్లు, అభివృద్ధి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. మిడ్జిల్ మండలానికి చెందిన పాఠశాల స్థల ఆక్రమణ, వృద్ధాప్య పెన్షన్ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుటుంబ సభ్యుల నిర్లక్ష్యానికి గురైన వృద్ధుల ఫిర్యాదులపై ఆర్‌డీఓ స్థాయిలో విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జేజమ్మని కలిసిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి :



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చి, 02)

మక్తల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులివ్వాలని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ ని హైదరాబాద్, జూబ్లీహిల్స్ లోని తన ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ కోరారు. తక్షణమే స్పందించిన డి కె అరుణమ్మ మాట్లాడుతూ నర్వ మండలంలోని నర్వ –కొత్తపల్లి –లక్కరదొడ్డి, నాగిరెడ్డిపల్లి - ఉంద్యాల మరియు నర్వ - రాజుపల్లి గ్రామాల మధ్యన వీలైనంత త్వరలో పీఎంజీ ఎస్ వై కింద బీటీ రోడ్లు మంజూరు చేయిస్తానని, అదేవిదంగా సీసీ రోడ్లు, హైమాస్ట్ లైట్స్ కు ఎంపీ నిధుల నుండి వేయిస్తానని హామీ ఇవ్వడంతో ఆమె కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## దీర్ఘకాల సేవల అనంతరం ఘన వీడ్కోలు.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**నలుగురు ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



అక్షర కలం ఖమ్మం ప్రతినిధి:

దీర్ఘకాలం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు. కలెక్టరేట్ లో 2026 ఫిబ్రవరిలో పదవి విరమణ పొందిన నలుగురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. పశు సంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేసిన వి. మల్లేశ్వరి, పంచాయతీరాజ్ శాఖకు చెందిన టైపిస్టు షేక్ జానీ మియా, సోషల్ వెల్ఫేర్ శాఖలో వంటమనిషిగా పనిచేసిన పి. అంజమ్మ, వైద్య, ఆరోగ్య శాఖలో కార్యాలయ సబార్డినేట్ గా పనిచేసిన గిరిజ ల పదవి విరమణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కొణిజెర్ల మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన అమర్లపూడి భాస్కర రావు సర్వే నెంబర్ 82, 83 లో తమ భూమి ఉందని, సర్వే నెంబర్ 81లో ఉన్న తమ భూమిని సబ్ స్టేషన్ కోసం కేటాయించగా హైకోర్టు కేసు పెండింగ్ ఉండటంతో ఆ స్థలం నుంచి మార్చడం జరిగిందని, ప్రస్తుతం మున్సిపాలిటీ వారు అదే స్థలంలో ఎటు వంటి సర్వేలు చేపట్టకూడదని హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ డంపింగ్ యార్డ్ కు కేటాయించారని, దీనిని సరిచేసి తమ పేరు మీద పట్టా పాస్ పుస్తకాల జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామం పెద్దతండకు చెందిన గిరిజనులు గత ప్రభుత్వం సర్వే నెంబర్ 663 నందు తమకు ఆరు ఎకరాల స్థలం కేటాయించిందని, అందులో నుంచి మా గ్రామస్తులకు బంజారా భవన్, సేవాలాల్ మందిరం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, నేలకొండపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం పందిళ్ళపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రియ అనంతసాగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 181 లో వ్యవసాయ భూమి ఉందని, సర్వే నెంబర్ 182 లో ఉన్న మరో ఎకరం భూమి కూడా తాము వారసత్వంగా సాగు చేసుకుంటున్నా మని, తమ పట్టా పాస్ పుస్తకంలో ఆ భూమి వివరాలు కూడా నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం :

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనలతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి, తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణి లో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు



క్రింది విధంగా ఉన్నాయి: భద్రాచలానికి చెందిన శేషగిరిరావు తనకు గతంలో 57%గా జారీ చేసిన సదరం సర్టిఫికెట్‌ను ప్రస్తుతం 2% తగ్గించారని, మళ్లీ 57% ప్రకారంగా సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ వినతి సమర్పించారు. దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి.ఆర్.డీ.ఏ) అధికారులకు ఎండార్స్ చేశారు. అశ్వారావుపేట మండలానికి చెందిన ఊకే అరుణకుమారి తన తల్లి కె. ఆదిలక్ష్మి (లేట్), భర్త నాగేశ్వరరావు (లేట్) వారసురాలిగా 2 కుంటల పోడు వ్యవసాయ భూమికి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై తనకు మెమో జారీ అయి రైతుబంధు ప్రయోజనం కూడా లభించిందని, అయితే స్థానిక బ్యాంకు క్రాప్ లోన్ మంజూరుకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాదారు పాస్ పుస్తకం అవసరమని తెలియజేసిందని పేర్కొన్నారు. దీనిపై తగు పరిశీలన చేసి క్రాప్ లోన్ మంజూరు చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి కలెక్టర్ ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం హమాలి కాలనీకి చెందిన మూడ్ శ్రీనివాస్ తాను పుట్టుకతోనే 89% అంగవైకల్యంతో బాధపడుతున్నానని, తన భార్య ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదని, కుటుంబ పోషణ కష్టసాధ్యంగా మారిందని, జీవనోపాధి అవకాశాన్ని కల్పించగలరని కోరారు. దీనిపై తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు. చర్ల మండలానికి చెందిన తడికల నాగరాజు తన కుమార్తె వివాహానికి కళ్యాణ లక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోగా తిరస్కరించబడిందని, పునఃపరిశీలించి మంజూరు చేయాలని కోరుతూ వినతి సమర్పించారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు. భద్రాచలం జగదీష్ కాలనీకి చెందిన పుప్పాల రమేష్ తాను నిరుపేద దివ్యాంగుడినని, ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశానని, స్వయం ఉపాధి కోసం దివ్యాంగుల స్కూటీ మంజూరు చేయాలని వినతి సమర్పించారు. దీనిపై తగు చర్యల నిమిత్తం దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**గత సంవత్సరాల ప్రశ్నా పత్రాలతో టెస్ట్ లు రాసి విద్యార్థులు ప్రాక్టీస్ చేయాలి**

**పదవ తరగతి విద్యార్థులకు భక్త రాందాస్ కళాక్షేత్రంలో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో పదవ తరగతికి చాలా ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలని, మనం భయపడితే చదివింది కూడా మర్చిపోతామని, పరీక్షలకు మరో 2 వారాల గడువు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని



కలెక్టర్ తెలిపారు. భయపడితే మనకు ఉన్న సమయాన్ని సరిగ్గా వాడుకోలేమన్నారు. మనం నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఫోకస్ తో ప్రిపేర్ ఐతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వీలైనంత వరకు గత సంవత్సరాలలో వచ్చిన ప్రశ్న పత్రాలకు సొంతంగా పరీక్ష రాసి పరీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎన్ని ప్రాక్టీస్ టెస్ట్ లు రాస్తే అంత మెరుగ్గా ఫైనల్ ఎగ్జామ్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు. ఒలంపిక్ క్రీడాకారులు ఎలాగైతే ప్రతి రోజూ ప్రాక్టీస్ చేస్తారో, అదే విధంగా మనం పాఠ్యాంశాల పునశ్చరణతో పాటు ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయాలన్నారు. విద్యార్థులు తాము ఏ సబ్జెక్టులో వీక్ ఉన్నామో తెలుసుకొని అధిగమించేందుకు కొంత అధిక సమయం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 6 నుంచి 7 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

## ఐటిడిఎ పిఓ బి.రాహుల్,

అక్షరకలం/భద్రాచలం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు రాజకీయ దురంధరుడు కీర్తిశేషులు అయిన శ్రీపాదరావు శాసనసభ స్పీకర్ గా వ్యవహరించి, అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులతో మంచి పేరు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి,ఎస్సీ,ఎస్టీ కులాలఅభ్యున్నతికి పాటుపడి అనేక సేవా కార్యక్రమం నిర్వహించిన మహనీయుడు శ్రీపాద రావు అని ఐటిడిఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ కార్యాలయపు సమావేశమందిరంలో మాజీ లోక్సభ స్పీకర్ దుదిల్లశ్రీపాదరావు తోభై ఒక్కటో వ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిబి.రాహుల్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్రాజ్అధికారికపనులపై వెళ్లినందున వారి ఆదేశానుసారం, ఐటీడీఏ యూనిట్ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు పొందొమ్మిది వందల ముప్పై ఐదో సంవత్సరంమార్చి రెండు న ధన్వాడ గ్రామం,కాటారంమండలం,జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణలో మౌళి పటేల్ రాధాకృష్ణయ్య,కమలామయి దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య ధనవాడ గ్రామంలో పూర్తిచేసి, ఎస్ఎస్సి వరకు మంథని లోని బావ సువర్ణచంటయ్యఇంట్లోఉండిఇంటర్, డిగ్రీ హైదరాబాదులో పూర్తి చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ ఇన్స్పెక్టర్గా ఉద్యోగం చేశారు. ఆ తర్వాత నాగపూర్ లో ప్రజలకు సేవచేయాలనేతలంపుతోఎల్.ఎల్.బి పూర్తి చేసి ప్రాక్టీస్ పెట్టారు. తండ్రి మరణాంతరం సొంత ఊరికి వచ్చిన శ్రీపాదరావు వ్యవసాయమే వృత్తిగాచేసుకునిగ్రామంల ోనివసించారు. నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకున్న శ్రీపాదరావు రెండుసార్లు గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షుని గా ఎన్నికైన తర్వాత ఎల్ ఎం బి చైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. పొందొమ్మిదివందలఎనభైనాలుగులోశాసనసభ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించడం తో శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనఆయనకుఅందరిమద్దతుతో శాసనసభ స్పీకర్ పదవినిఅధిష్టించారు.

పొందొమ్మిది వందల తొంభై తొమ్మిది ఏప్రిల్ పదమూడు న మహదేవపూర్ మండలంఅన్నారంగ్రామ ంలోపరమపదించాడని, గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఇతని పేరు మీద గుర్తుగా ఉండాలని శ్రీపాద ప్రాజెక్టును కూడా నిర్మించినట్లుఆయనఅన్నారు. అటువంటి మహనీయుడు చూపిన మార్గంలో మనమందరం నడిచి మన ఉద్యోగ ధర్మాన్ని గిరిజన ప్రజల సంక్షేమానికి పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ ర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, ఏపీ ఓ పవర్ వేణు, ఏ సి ఎం ఓ రమేష్, పి వి టి జి అధికారి గన్య, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, జేడియం హరికృష్ణ, క్రీడల అధికారి గోపాలరావు ఇన్చార్జి మేనేజర్ శ్రీనివాస్,ఐటిడిఏ విభాగం లోని వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# గండీడ్ మండలంలో జెడ్పీటిసి రాజకీయం కదలిక

## ప్రపోజల్‌లో పట్లోళ్ల రమేశ్ రెడ్డి పేరు...

## మండల వ్యాప్తంగా చర్చ

**గండీడ్. మార్చ్ 02.( అక్షర కలం) :**

గండీడ్ మండల రాజకీయాలు మరోసారి వేడెక్కుతున్నాయి. జెడ్పీటిసి పదవి చుట్టూ సమీకరణాలు మారుతున్న వేళ స్థానిక యువ నాయకుడు పట్లోళ్ల రమేశ్ రెడ్డి పేరు ప్రపోజల్‌లో ఉన్నట్లు ప్రచారం సాగుతుండటంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. అధికారిక ప్రకటన వెలువడకముందే ఆయన పేరు బలంగా వినిపించడం గమనార్హంగా మారింది. మండల కేంద్రం నుంచి కొండల ప్రాంత గ్రామాల వరకు ఈ అంశంపై చర్చ జోరందుకుంది.



**ప్రజల్లో మమేకమైన నాయకత్వం**

గత కొన్నేళ్లుగా గ్రామీణ సమస్యలపై ముందుండి పోరాడుతున్న నాయకుడిగా రమేశ్ రెడ్డి గుర్తింపు పొందారు. తాగునీటి కొరత, దెబ్బతిన్న రహదారులు, అస్థిర విద్యుత్ సరఫరా, సాగునీటి ఇబ్బందులు, పింఛన్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలులో ఉన్న లోపాలపై సంబంధిత అధికారులను పలుమార్లు కలిసి వినతులు సమర్పించినట్లు స్థానికులు చెబుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల వద్ద ఆందోళనలు, వినతిపత్రాల అందజేత వంటి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారని అంటున్నారు.

**కొండల ప్రాంత అభివృద్ధే లక్ష్యం**

ప్రత్యేకంగా కొండల ప్రాంత గ్రామాల అభివృద్ధిపై ఆయన దృష్టి సారించినట్లు సమాచారం. రహదారుల విస్తరణ, తాగునీటి పథకాల ఏర్పాటు, సాగునీటి వనరుల పెంపు, పాఠశాలల మౌలిక వసతుల మెరుగుదలపై పలు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన అనుచరులు వెల్లడిస్తున్నారు. "అభివృద్ధి అందరికీ చేరాలి" అన్న నినాదంతో ముందుకు సాగుతున్నారని చెబుతున్నారు.

**యువత, రైతుల్లో ఆదరణ**

మండలంలోని యువతలో రమేశ్ రెడ్డికి మంచి ఆదరణ ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. క్రీడా పోటీలు, విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాలు, ఆర్థికంగా బలహీన వర్గాలకు సహాయం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యారని అంటున్నారు. రైతు వర్గాల సమస్యలపై స్పందిస్తూ పంట నష్టాల నివారణ, సాగు సౌకర్యాల కల్పన అంశాలపై అధికారులను సంప్రదించారని చెబుతున్నారు.

**పార్టీ అధిష్ఠానం నిర్ణయమే కీలకం**

అయితే జెడ్పీటిసి అభ్యర్థిత్వంపై తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం తీసుకోనుంది. స్థానికంగా ఆయన పేరుకు మద్దతు పెరుగుతున్నప్పటికీ అధికారిక ప్రకటన వచ్చే వరకు స్పష్టత రానుంది. ఇదిలా ఉండగా ఇతర ఆశావహులు కూడా రంగంలో ఉన్నట్లు సమాచారం. దీంతో సమీకరణాలు ఎలా మారతాయన్నది ఆసక్తిగా మారింది. అధికారిక ప్రకటనకు ముందే పట్లోళ్ల రమేశ్ రెడ్డి పేరు చర్చల్లోకి రావడం గండీడ్ మండల రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. రాబోయే రోజుల్లో పరిస్థితులు ఎలా మారుతాయో చూడాలి.

# మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఘన నివాళులు

జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో కార్యక్రమం



**మహబూబ్ నగర్, మార్చి 02. అక్షర కలం :**

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, శ్రీపాదరావు ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో, శాసన వ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడంలో విశేష పాత్ర పోషించిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో స్పందిస్తూ, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రజానాయకుడిగా ఆయన నిలిచిపోయారని తెలిపారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత, సామాజిక న్యాయం సాధనలో చూపిన పట్టుదల నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల హక్కులను పరిరక్షిస్తూ సమానత్వ సమాజ నిర్మాణం దిశగా ఆయన చూపిన మార్గం మార్గదర్శకమని అన్నారు. ఆయన ఆశయాలను అనుసరించడం ద్వారా సేవాభావం, క్రమశిక్షణ, నైతిక విలువలు మరింత బలపడతాయని ఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణయ్యతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మాజీ స్పీకర్‌కు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడింది.

## గుండూర్‌లో మృతుడి కుటుంబానికి ఉప్పల వెంకటేష్‌ల సహకారం

**మార్చ్ 2 అక్షర కలం కల్వకుర్తి**

నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం గుండూరు గ్రామానికి చెందిన లొట్టి నారయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణమే రూ. 3,000 ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామ సర్పంచ్ ఐనేని లక్ష్మమ్మ (ఐనేని సూర్యప్రకాష్ రావు) రూ. 2,000లు సహకరించడంతో మొత్తం రూ. 5,000 సహాయం అందింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ భూపాల్ రెడ్డి, రాజేందర్, బండి లక్ష్మయ్య, నాగేంద్రం, భాషమోని గోపాల్ మోని, జానీ, సాయి వెంకటయ్య, చిన్నయ్య, పోతనపల్లి పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.



# నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూల్చడం సరైనది కాదు...

## బాధితులకు తక్షణమే పునరావాసం కల్పించి, తగిన న్యాయం చేయాలి..

## ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ ప్రాంతాన్ని సందర్శించిన ప్రొఫెసర్ కోదండరాం:





**హైదరాబాద్ : మార్చి 2, ( గ్రేట్ తెలంగాణ న్యూస్ ):**

ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల భూదాన్ ఇండ్ల నిర్వాసితులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని, నగరంలో ఏర్పాటు చేసిన శిబిరాల్లో బాధితులను పరామర్శించారు. అనంతరం వెలుగుమట్ల ప్రాంతాన్ని సందర్శించి, అక్కడి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూల్చడం సరైనది కాదని అభిప్రాయపడుతూ, బాధితులకు తక్షణమే పునరావాసం కల్పించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఇటీవల వెలుగుమట్ల భూదాన్ భూములపై సుమారు 600 ఇండ్లను అధికారులు కూల్చివేయడంతో అనేక కుటుంబాలు నివాసం లేకుండా పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ చర్యపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుండగా, ప్రభుత్వం భూమి వివాదాల పేరుతో చర్యలు చేపట్టినట్లు చెబుతున్నా, పేదలపై దాని ప్రభావం తీవ్రంగా పడిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ముందస్తుగా నోటీసులు ఇచ్చి కొంత సమయం ఇవ్వాల్సి ఉండేదని అభిప్రాయపడ్డారు. అక్కడ నివసిస్తున్న వారంతా పేద ప్రజలే అని, ఖమ్మం నగరంలోనే పనిచేస్తూ జీవనాధారం పొందుతున్నారని తెలిపారు. కావున వారికి ఖమ్మం నగరంలోనే ప్రత్యామ్నాయ వసతి సౌకర్యం కల్పించాలని కోరారు. ఇక్కడ పరిశీలించి, స్థానికులతో మాట్లాడిన అంశాలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్, జిల్లా నాయకులు సర్దార్, రవి, షేక్ నబీ, కరుణాకర్, జేఏసీ నాయకులు రంగ రాజు, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు ప్రాజెక్ట్ ను ముల్కనూర్ సమీపంలో నిర్మించి రైతులకు సాగునీరు త్రాగునీరు అందించాలి :

టీజేఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు:




**హైదరాబాద్ : మార్చి 2, ( గ్రేట్ తెలంగాణ న్యూస్ ):**

గోపగాని శంకర్రావు సారథ్యంలో గార్ల.. స్థానిక పట్టణ కేంద్రం వర్తక సంఘం భవనంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపగాని మాట్లాడుతూ, గతంలో మున్నూరు ప్రాజెక్టు నిర్మించాలని కోరుతూ, మున్నేరు పాలేరు లింక్ కెనాల్ ను నిలుపుదల చేయాలని, ఏజెన్సీ ప్రాంత ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి మున్నేరు ప్రాజెక్టును ముల్కనూరు సమీపంలో నిర్మించి రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నేరు జలసాధన కమిటీ నాయకులు జంపాల విశ్వ జడ సత్యనారాయణ మురళి తారక రామారావు కందునూరి శ్రీనివాస్ కత్తి సత్యం పానుగంటి రాధాకృష్ణ మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ కందునూరి ఈశ్వర్ లింగం మొగిలి వెంకన్న, కర్షకులు మహిళ రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బత్తుల వీరబాబు



**అక్షర కలం/ ఖమ్మం నగరం :**

ఖమ్మం:తెలంగాణ బిసి సంక్షేమ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా బత్తుల వీరబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. బత్తుల వీరబాబు నియామకం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొదిలి సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎలమందల జగదీష్‌తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## గ్రామ సభలో సమస్యలను చర్చించిన విజయలక్ష్మి నగర్ జీపీ పంచాయతీ పాలకమండలి.

**అక్షర కలం / ఇల్లందు.**

ఇల్లందు పట్టణ శివారు ప్రాంతంలోని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ చాశీదావత్ రమేష్ బాబు అధ్యక్షతన సాధారణ గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామ సమస్యల పరిష్కారం, గ్రామపంచాయతీకి కావలసిన మౌలిక సదుపాయాల కల్పన, త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్య కార్యక్రమాలపై చర్చించారు. గ్రామపంచాయతీకి కావాల్సిన సమస్యల పరిష్కారంతోపాటు నూతన రహదారుల ఏర్పాటు, సైడు కాలువల నిర్మాణం, విద్యుత్ ఏర్పాట్లు, తదితర సమస్యల పట్ల గ్రామపంచాయతీ మండల అందరిని కలుపుకుని నిధులను రాబట్టేందుకు కృషి చేస్తానని సర్పంచ్ చందావత్ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుడెల్లి రేణుక, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు ,ఐసిడిఎస్ సూపర్వైజర్ కొమరమ్మ, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం ఆశా వర్కర్స్ , గ్రామస్తులు హాజరయ్యారు.



## ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పాలనపై మండిపాటు




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

రాష్ట్రంలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని,పేదల ఇండ్లను కూల్చడమే పాలకులు ఒక పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ప్రజాపాలన,ఇందిరమ్మ రాజ్యమంటూ పాలకులు ఊదరగొడుతున్నారని,వాస్తవానికిప్పుడు కొనసాగుతున్నది "బుల్డోజర్ల రాజ్యం"అని ఆయన దుయ్యబట్టారు.రామగుండంలో పేదల ఇండ్లను, మహబూబ్ నగర్ లో దివ్యాంగుల గూళ్లను,వెలుగుమట్లలో నిరుపేదల గుడిసెలను కూల్చారని,హైడ్రా పేరుతో పాలకులు విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు.ఎంపీ రవిచంద్ర హైదారాబాద్ తెలంగాణ భవన్ లో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు జాడే కనిపించట్లేది ఆవేదన చెందారు.కాంగ్రెస్ నాయకులకు పాలించడం రాక"డైవర్షన్ పాలిటిక్స్" చేస్తున్నారని,మూసీ సుందరీకరణ,గాంధీ సరోవర్ పేరుతో అపార్టుమెంట్లు,పక్కా ఇండ్లను నేలమట్టం చేసే ప్రయత్నాలు జరుగుతుండడం శోచనీయమన్నారు.రాష్ట్రానికి వచ్చిన కాంగ్రెస్ అధినేత రాహూల్ గాంధీ ఇక్కడ నెలకొన్న గందరగోళ పరిస్థితులపై దృష్టి సారిస్తే బాగుంటుందని ఎంపీ రవిచంద్ర హితవు పలికారు.ఎన్నికలకు ముందు రాహూల్, ప్రియాంకా గాంధీలు వరంగల్, కామారెడ్డి తదితర డిక్లరేషన్లను ఆర్భాటంగా ప్రకటించి,432కుపైగా హామీలిచ్చారన్నారు.ఈ హామీల అమలు ఎంతవరకు వచ్చిందో,ఇస్తామన్న 2లక్షల ఉద్యోగాలలో ఇప్పటి వరకు భర్తీ జరిగిందెన్నో సమీక్షించాల్సిన బాధ్యత రాహూల్ గాంధీపై ఉందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు "బుల్డోజర్ రాజ్య"అంటూ విమర్శించే రాహూల్ తాము పాలిస్తున్న తెలంగాణలో ప్రతినిత్యం బుల్డోజర్ల కింద పేదల బతుకులు చితికిపోవడం గురించి పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేళ్లుగా జీవనం గడుపుతున్న పేదలపై పోలీస్ బలగాలతో విరుచుకుపడి గుడిసెలను నేలమట్టం చేయడంతో "ఇరాన్,గాజా"ల మాదిరి పరిస్థితి నెలకొన్నదని ఎంపీ వద్దిరాజు ఆందోళన వ్యక్తం చేశారు.నిల్వ నీడలేక,ఆకలితో అలమటిస్తున్న బాధితులను బీఆర్ఎస్ తరఫున ఆదుకుంటుంటే ఓర్వలేని పాలకులు పోలీసులతో కొట్టిస్తున్నారని, అంబేద్కర్ భవనం నుంచి తరిమికొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.వెలుగుమట్లలో నెలకొన్న పరిస్థితులు,బాధితుల హృదయవిదారక బతుకులను కళ్లారా చూసేందుకు ఖమ్మంలో పర్యటించాల్సిందిగా మీడియా ద్వారా రాహుల్ గాంధీని ఆయన కోరారు.బాధితులకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీనిచ్చినట్లు తాము అధికారంలోకి వచ్చాక కట్టించి న్యాయం చేస్తామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,గాంధీ నాయక్,బొమ్మెర రాంమూర్తి, డాక్టర్ కురవ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించబడును .. ధనియాల.వెంకటేశ్వర్లు,

**అక్షరకలం /భద్రాచలం**

జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలోప్రజావాణికార్యక్రమం నిర్వహించడం జరిగినదని తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాడు తన చాంబర్లో నిర్వహించినప్రజావాణికార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖ మరియు ఇందిరమ్మ ఇండ్లకు సంబందించిన అర్జీలు (04) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిస్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిస్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే మధ్య దళారులను ఎవరిని నమ్మకుండా నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్తాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, విద్యుత్ శాఖ మరియు ఐకెపి, వైద్య శాఖ, ఎంపీడీవో కార్యాలయంనకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955